## పోలీస్ కీర్తి ప్రతిష్టలు పెంపొందించే రీతిలో ప్రజా సేవకు అంకితం కావాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



8 లో

సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 22 | నవంబర్ | 2024 | పేజీలు : 20





# మహిళల భద్రత రక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

దేశ ప్రగతి మహిళా సాధికారత మీద ఆధారం

మంత్రి సీతక్క, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

మహిళా సివిల్, ఏఆర్ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క, ఎంపీ డాక్టర్ కడియం కావ్య



2 లో

# మారుమూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి

ఐదు వందల ఆస్పిరేషన్ బ్లాకులు ఏర్పాటు

డిమాండ్ ఉన్న పంటలనే సాగు చేయాలి

కేంద్ర సహాయ మంత్రి నిముబేన్ బాంభానియా

ప్రభుత్వ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి

రేగొండ, నవంబర్21(మేజర్ న్యూస్ సూర్య) : మారుమూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అందు కోసమే కేంద్ర ప్రభుత్వం 500 అస్పిరేషన్ బ్లాక్ లను ప్రకటించి నట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతి బాయి బాంభానియా అన్నారు. గురువారం జయశంకర్ భూపాల పల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో కేంద్ర మిగతా 2లో..

# హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

ఆగివున్న టిప్పర్‌ను వెనుక నుండి ఢీకొన్న బైక్

ఇద్దరు యువకులు మృతి



2 లో

# ఏసీబీకి చిక్కిన అధికారిణి

భూ సర్వే రికార్డుల శాఖ లో డ్రాఫ్ట్ మెన్ గా పనిచేస్తున్న జ్యోతి శర్మ భాయ్

మహబూబాబాద్ టౌన్, నవంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవినీతి అధికారి ఎసిబి కి చిక్కింది. ఆర్టీఐ ద్వారా సమాచారం కోరిన బాధితుని వద్ద 20 వేలు లంచం అడిగి తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు అవినీతి తిమింగిలన్ని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే జిల్లా కలెక్టరేట్ లోని భూ సర్వే రికార్డుల శాఖ లో డ్రాఫ్ట్ మెన్ గా జ్యోతి శర్మ భాయ్ పనిచేస్తున్నారు బాధితుడు వరంగల్ కి చెందిన కార్తీక్ గుండ్రాతిమడుగు రెవిన్యూ పరిధిలో 2,1/2 ఎకరాల భూమి కొనుగోలుచేయగా మిగతా 8లో..



# అమీనాబాద్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్

రూ. 26 లక్షల విలువగల టెంట్లు, డీజే డెకరేషన్ వస్తు సామాగ్రి దగ్ధం



7 లో

స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ లపై

# బహిరంగ విచారణ

డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు

4 లో





## హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

కురవి నవంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా కురవి మండలం అయ్యగారి పల్లి వద్ద జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున 1.30 గంటలకు ఆగివున్న టిప్పర్ ను బైక్ డీకొట్టి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కురవి మండలం అయ్యగారి పల్లి వద్ద జాతీయ రహదారిపై చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఓ సినిమా హాల్లో పనిచేస్తున్న సూదనపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు వల్లపు కుమారస్వామి(18),వెంపటి విశాల్(22) లు విధులు ముగించుకుని బైక్ పై స్వగ్రామానికి వస్తున్నారు. ఈ క్రమంలోనే అయ్యగారి పల్లి వద్ద ఆగివున్న టిప్పర్ ను వెనుక నుండి ఢీకొట్టడంతో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు.ఈ దుర్ఘటనతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



### మారుమూల గ్రామాల అభివృద్ధికి

# కేంద్ర ప్రభుత్వం కృషి

మొదటి పేజీ తరువాయి..

సహాయ మంత్రి పర్యటించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండలంలోని రూపురెడ్డిపల్లి గ్రామంలో రైతు సహకార సంఘాన్ని కేంద్ర సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బాంభానియా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు. ప్రభుత్వ పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులతో ఆమె మాట్లాడారు. బయాలజికల్ పాఠ్యాంశాన్ని విద్యార్థులు చదివి మంత్రికి వినిపించారు. దీంతో మంత్రి విద్యార్థులను అభినందించారు. పాఠశాలకు వచ్చిన కేంద్ర సహాయ మంత్రి కి విద్యార్థులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ విద్యార్థులతో అనుబంధం పెంచుతూ వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీల కు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాతా ,శిశు ఆరోగ్యానికి పిల్లల విద్యకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యతరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరింత మందికి చేరు అవ్వాల ని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఓపి రిజిస్టర్ను పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది కి వైద్య సేవలు అందుతున్నాయని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని విభాగాలను పరిశీలించారు. మాత శిశు మరణాలు లేకుండా మొదటి దశ నుండే గర్భిణీల నమోదు చేస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం రూపురెడ్డిపల్లి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రైతు సహకార సంఘాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు మార్కెట్లో డిమాండ్ లో ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులు భూసార పరీక్షలు నిర్వహించి వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలతో భూసారాన్ని బట్టి పంటలు సాగు చేయాలని అన్నారు. దీని



ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. రైతులు పంట ఉత్పత్తులు గిట్టుబాటు ధరలకు విక్రయించడానికి అవసరమైన సిడబ్ల్యుసి కేంద్రాలను అందుబాటులోకి తేవాలని అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో మహాముత్తారం, పలిమెల మండలాలను నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్లుగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ మండలాలలో వ్యవసాయ, విద్య, వైద్య, డిఆర్డిఏ, ఉద్యాన, సంక్షేమ శాఖలను పారామీటర్లను నిర్దేశించామని తెలిపారు. మండలంలో పలు కార్యక్రమాలకు హాజరైన కేంద్ర సహాయ మంత్రికి బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునుతుల నిశిధర్ రెడ్డి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అదనపు కార్యదర్శి కుష్బూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయభాస్కర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య, తాసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి, రైతు సహకార సంఘం చైర్మన్ మోతే బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ రూపురెడ్డి భగవాన్ రెడ్డి, సభ్యులు పంచగిరి సుధాకర్, బండారి రఘు, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఐసిడిఎస్ సిబ్బంది, ఎంఈఓ, పాఠశాల ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత, రక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత




వరంగల్ టౌన్, నవంబర్ 21, మేజర్ న్యూస్ సూర్య: అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకుసాగుతున్న కాంగ్రెస్ రాష్ట్ర సర్కారు, భద్రత, రక్షణకూ అధిక ప్రాధాన్యమిస్తున్నదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం ఖిలా వరంగల్, మామునూరు పోలీసు




శిక్షణ కళాశాలలో ట్రెయినీ మహిళా సివిల్, ఏఆర్ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి మంత్రి సీతక్క గారితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ ... తెలంగాణ ఉమ్మడి 10 జిల్లాల నుంచి మొత్తం 1,148 మంది మహిళా కానిస్టేబుళ్లు శిక్షణ




పూర్తి చేసుకుని విధులకు హాజరవుతున్న సందర్భంగా వారికి ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతలు ఎక్కడైతే పటిష్టంగా ఉంటాయో.. ఆ ప్రాంతం బాగుపడుతుంది అని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీస్ శాఖలో ఎన్నో సంస్కరణలు చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళల భద్రతకు షీటీంలు ఉన్నాయని, అన్ని జిల్లాల్లోను ప్రత్యేకంగా మహిళా పోలీస్ స్టేషన్లు అందుబాటులో ఉన్నాయని వాటి ద్వార మహిళలకు భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. దేశ ప్రగతి మహిళా సాధికారత మీద ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ రోజు కానిస్టేబుళ్ల పరేడ్ ఎంతో కనుకల విందుగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గానే కాదు ఒక డాక్టర్ గా మహిళా కానిస్టేబుళ్లు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఫిజికల్ గా మెంటల్ గా ఫిట్ గా ఉండాలని సూచించారు. ఒక మగాడు చదువుకుంటే అతడు మాత్రమే బాగుపడతాడు ఒక మహిళ



చదువుకుంటే కుటుంబం బాగుపడుతుంది అనేది అక్షరాల నిజమన్నారు. విధి నిర్వహణలో చిన్నారులు, వృద్ధులు ముఖ్యంగా మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ, ప్రేమను కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఈస్ట్ జోన్ రవీందర్, పీటీసీ ప్రిన్సిపల్ పూజ ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల వేడుకలు



వర్ధన్నపేట నవంబర్21(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండలం కేంద్రంలోని ఇల్లంద గ్రామంలో గాంధీ సెంటర్ లో మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ సొప్పరీ సోమయ్య, జిల్లా యువత అధ్యక్షులు పోలు అమర్ చంద్, అర్బన్ మహిళా ప్రధాన కార్యదర్శి గోనెల అనురాధ, కులపెద్దలు సుంకరి సాంబయ్య, పిట్టల భాస్కర్, పిట్టల కుమరస్వామి, కొండ ఉప్పలయ్య, అధ్యక్షులు సుంకరి స్వామి, మట్టేపెల్లి సుభాష్, సంగినేని భీంరాజ్, సుంకరి భిక్షపతి, పండుగ బాబు, సోడెం నాగయ్య, గుర్రపు ఉప్పలయ్య, కొండ కొమురయ్య, అంబటి ఎల్లస్వామి, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో మత్స్య కార్మికుల దినోత్సవం



చెన్నారావుపేట నవంబర్ 21 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలో మత్స్య కార్మికుల దినోత్సవంను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతకాయల నరేందర్, వరంగంటి సంతోష్, మండల అధ్యక్షులు హంస విజయరామరాజు, కుల పెద్ద మనుషులు హంస మహేందర్, హంస నరేష్, కుల సభ్యులు ముత్యం రాజు, లక్క కుమారస్వామి, చింతకాయల నర్సయ్య, మేకల అరుణ్, లక్క రాజు, పిట్టల సమ్మయ్య, హంస సాంబయ్య, జెట్టబోయిన బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### నర్సంపేట ఆర్డీవో



నెక్కొండ, నవంబర్ 21: ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి కోరారు. నెక్కొండ మండలం సూరిపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ రాజ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరేందర్ తో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. ధాన్యంలో తేమ శాతం లేకుండా చూసుకోవాలన్నారు. ధాన్యాన్ని సరిగా ఆర పెట్టాలని అకాల వర్షాలు వస్తే నష్టపోకుండా ఉండేందుకు టార్పలిన్ షీట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాటు చేయాలని పిఎసిఎస్ సీఈఓ వీరస్వామిని ఆదేశించారు.



# గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న రైతులు




### ప్రభుత్వాలు మారినా ప్రజల సమస్యలు తీరలేదు

### జస్టిస్ చంద్రకుమార్

### ప్రొఫెసర్ వెంకటనారాయణ

గీసుగొండ నవంబర్21 మేజర్ న్యూస్ (సూర్య): వ్యవసాయ రంగంలో అవిశ్రాంతంగా పనిచేస్తూ పంటలు పండిస్తున్న రైతాంగానికి గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు.వరంగల్ నగరంలోని అబ్బనీకుంటలో ఉన్న తెలంగాణ రైతు సంఘం భవనంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి జస్టిస్ చంద్ర కుమార్ హాజరై మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నాయని కనీస మద్దతు ధర కూడా ఇవ్వడం లేదని ఆయన అన్నారు.ప్రొఫెసర్ వెంకటనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం,పంటలు కొనుగోలు చేయనందువల్ల రైతులు వ్యాపారులకు అమ్ముకోవడం తో నష్టాల పాలవుతున్నారని ప్రభుత్వాలే కొనుగోలు చేసి వ్యాపారులకు అమ్మాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతులు అప్పుల పాలై ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు ప్రయోజనకరంగా ఉండే ఇన్సూరెన్స్ పాలసీలు లేవని కౌలు రైతుల పరిస్థితి మరింత ఆందోళనకారంగా ఉందని ఆయన తెలిపారు. పరిశ్రమల పేరుతో రైతుల భూములను లాక్కోవడం సరికాదన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో, దేశం అభివృద్ధి చెంది ప్రాజెక్టుల నిర్మాణాలు హైబ్రిడ్ విత్తనాలు వాడడంతో పాటు రసాయనిక ఎరువులు ఉపయోగం వల్ల పంట అధిక దిగుబడి వచ్చిన రైతులకు మేలు జరగడం లేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు, రైతు సంఘం నాయకులు ఓదెల రాజయ్య, ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంభ బాబురావు, సోమ రామ్మూర్తి, హంసల్ రెడ్డి, పాల్గొన్నారు.

# వాస్తవాలు గ్రహించడం విద్యార్థుల కర్తవ్యం

### చెకుముకి మండల కన్వీనర్ సోమయ్య

ఆత్మకూర్: నవంబర్ 21 ,(సూర్య న్యూస్):జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం నాడు ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్, మండల కన్వీనర్ సోమయ్య సారథ్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు మాట్లాడుతు నేటి కాలంలో మన చుట్టూ అనేక అంశాలు మనల్ని మోసగించడానికి తొంగి చూస్తున్నాయి కాబట్టి ఈ సమయాల్లో తార్కిక ఆలోచన, వాస్తవాలను గ్రహించడం ద్వార మాత్రమే మనల్ని మనం కాపాడు కోగాలుగుతాము అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి మాట్లాడుతు జనవిజ్ఞాన వేదిక గత మూడు దశాబ్దాలుగా ప్రజలలో మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేస్తుందన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించడానికి ప్రతి సంవత్సరం సైన్స్ టాలెంట్ టెస్ట్ లు నిర్వహించడం అభినందనీయం అన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశాలల వివరాలు ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అక్కంపేట విద్యార్థులు ఎస్.జస్వంత్, వి.మహేష్, వై.సాయిచందు. రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులు జి.శ్రావిక, టి.వర్షిత, కే.ఐశ్వర్య. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో విశ్వ భారతి హై స్కూల్



ఆగ్రాంపాడు విద్యార్థులు బి.వరుణ్ తేజ్,జి.లక్ష్మణ్, పి.మణికంఠ. గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగినది. జిల్లాకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 28వ తేది గురువారం నాడు శ్రీనివాస రామానుజన్ పాఠశాలలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనవలసి ఉంటుంది. ఈ కార్యక్రమంలో చెకుముకి మండల కన్వీనర్ బి సోమయ్య, వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు వేమారెడ్డి, రాజు, శ్రీదేవి, రామచంద్రరావు, వనజ, శ్రీనివాస్, పుష్పమ్మ, మహేష్, సతీష్, రవీందర్ తదితరులు హాజరయ్యారు.

# లోక కళ్యాణం కోసమే గాయత్రి హోమం



### గాయత్రీ పరివార్ యుగ శిల్పి సదానందం

### మండల కేంద్రంలో ఘనంగా గాయత్రి హోమం

గణపురం నవంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: లోక కళ్యాణం కోసమే గాయత్రి హోమం నిర్వహించడం జరుగుతుందని గాయత్రి పరివార్ యుగ శిల్పి సదానందం అన్నారు. గురువారం గణపురం మండల కేంద్రంలో బండారి రాజయ్య బుచ్చమ్మ, బండారి శంకర్, రేణుక దంపతుల ఆధ్వర్యంలో గాయత్రి హోమం నిర్వహించారు. ఈహోమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గత 4 సంవత్సరాలుగా రాజయ్య, శంకర్ దంపతులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ గాయత్రి హోమం నిర్వహించడం వల్ల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లుతారని ఎలాంటి అరిష్టాలు ప్రజల దరిచేరవని అన్నారు. హోమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ పుత్రులు ఆచార్య రమేష్, బాల కొమురెల్లి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ లపై

# బహిరంగ విచారణ

### డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు

హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపు పేర్కొనే అంశంపై ఉమ్మడి వరంగల్ జిల్లా కు సంబంధించి బహిరంగ విచారణ చేపట్టినట్లు డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బూసాని వెంకటేశ్వర రావు తెలిపారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపు పేర్కొనే అంశం పై ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ఇతర కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణకు బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ బూసా వెంకటేశ్వర రావు, కార్యదర్శి, ఐఎఫ్ఎస్ అధికారి బి.సైదులు అభ్యర్థనలను స్వీకరించారు. వివిధ బీసీ కులసంఘాల ప్రతినిధులు తమ కులాలకు రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని, రిజర్వేషన్ శాతం పెంపుతో రాజకీయాల్లో పోటీ చేసే అవకాశం తమ కులాలకు దక్కుతుందని, విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాల్లో తమకు సరైన ప్రాతినిధ్యం లభించడం లేదని, రిజర్వేషన్ శాతాన్ని పెంచినట్లయితే తమ కులాలకు సరైన న్యాయం జరుగుతుందని, జనాభా దామాషా ప్రకారం తమ కులాలకు రిజర్వేషన్, ప్రభుత్వ అవకాశాలు కల్పించే విధంగా కమిషన్ ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి అమలయ్యేవిధంగా కృషి చేయాలని డెడికేటెడ్ బీసీ కమిషన్ ఛైర్మన్ వెంకటేశ్వర రావు కి విన్నవించారు. ఈ సందర్భంగా కమిషన్ ఛైర్మన్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ తెలంగాణ స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ గుర్తింపు పేర్కొనే అంశంపై డెడికేటెడ్ బీసీ కమిషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా బహిరంగ విచారణ చేపట్టామని పేర్కొన్నారు. ఈ బహిరంగ విచారణ లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ బీసీ కులసంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర కుల సంఘాల ప్రతినిధులు, ప్రజల నుండి అభిప్రాయాలు, విజ్ఞప్తులను స్వీకరించినట్లు చెప్పారు. ప్రజలు, వివిధ కుల సంఘాల ప్రతినిధుల నుండి వచ్చిన అభ్యర్థనల నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వివిధ కులసంఘాల నుండి డెడికేటెడ్ బీసీ కమిషన్ కు 105 అభ్యర్థనలు అందాయని అధికారులు వెల్లడించారు. బహిరంగ విచారణ సందర్భంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, బీసి సంక్షేమ శాఖ డీడీ రమేష్, బీసీ సంక్షేమ శాఖ హనుమకొండ డీడీ జి. రాం రెడ్డి, వరంగల్, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగామ జిల్లాల బీసీ సంక్షేమ శాఖ అధికారులు పుష్పలత, నరసింహాస్వామి, రవీందర్ రెడ్డి, శైలజ, రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జల్లిలో ఘనంగా గంగమ్మ బోనాలు



చెన్నారావుపేట నవంబర్ 21 (సూర్య మేజర్ న్యూస్): మండలం లోని జల్లి గ్రామంలో యాదవ కులస్తులు గంగమ్మకు బోనాలను సమర్పించారు. గురువారం జల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ కులానికి చెందిన మహిళలు డప్పు చప్పుల్లు, డీజే వాయిద్యాల నడుమ బోనాలను తీసుకువెళ్లి గ్రామ శివారులోని గంగమ్మ గుడి వద్ద తమ ఆరాధ్య దైవమైన గంగమ్మకు బోనాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23, 24 తేదీల్లో

# ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాలు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 21 (మేజర్ న్యూస్: ఈనెల 23, 24 తేదీల్లో ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో రెండు రోజులు బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని, వారికి నేరుగా ఓటు నమోదు కోరుతూ దరఖాస్తులు అందించవచ్చునని తెలిపారు. ee voters.eci.gov.in ద్వారా దరఖాస్తు చేయవచ్చునని సూచించారు. ఓటరు ప్రత్యేక సవరణ కార్య హెల్ప్ లైన్ మొబైల్ యాప్లోనూ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రత్యేక ఓటరు 2025లో భాగంగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28 వరకు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చునని, 2025 జనవరి 1నాటికి 18 సంవత్సరాల వయసు నిండుతున్న వారు ఫాం-6లో ఓటు నమోదుకు ఆన్లైన్లో, ఆఫ్ లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను తెలిపేందుకు ఫాం-7, సవరణలు, నివాస గృహం మార్పు, కొత్త ఫొటో గుర్తింపు కార్డు, దివ్యాంగులుగా గుర్తించేందుకు ఫాం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ నెల 28 వరకు అందిన దరఖాస్తులను డిసెంబరు 24 నాటికి పరిష్కరిస్తారని అన్నారు. 2025 జనవరి 6న ఓటరు తుది జాబితా ప్రకటించనున్నారని తెలిపారు. తుది జాబితాలో ఓటరుగా పేరు నమోదు కావాలంటే ఈనెల 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# చట్టసభల్లో ముదిరాజులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి



### మోపా రాష్ట్ర కార్యదర్శితోట రమేష్

### మత్స్యకారుల దినోత్సవంలో జెండా ఎగరేసిన ముదిరాజులు

నెల్లికుదురు నవంబర్ 21 మేజర్ న్యూస్(సూర్య): అత్యధిక మెజారిటీ ఉన్న ముదిరాజులకు చట్టసభల్లోమొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మోప రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మత్స్యకా రుల దినోత్సవం పురస్కరించుకొని నెల్లికుదురు సొసైటీ అధ్యక్షులు కోలసో మన్న ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ముదిరాజుల జెండాను మోప రాష్ట్ర కార్యదర్శి రమేష్ తోకలిసిమహాసభల మండల అధ్యక్షుడు కుక్కల ఐలయ్య జెండా ఎగరవేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ వ్యాప్తం గా ముదిరాజుల ఐక్యతను జెండా పండుగ ద్వారా బహిర్గతమైందని అన్నారు. రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ ఉన్న ముదిరాజులుఐక్యంగా ఉండి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా కృషి చేయాలని, అదేవిధంగా చట్టసభల్లో అత్యధిక మెజారిటీ ఉన్న ముదిరాజులకుప్రథమ ప్రాము ఖ్యత ఇవ్వాలని అన్నారు.ఈ వర్షాకాలంలో వచ్చినవరద తాకిడికి మండలంలో సుమారు 50 చెరువులు కుంటలు తెగిపోయికోట్లలో నష్టం ఏర్పడి మత్స్యకా రుల కుటుంబా లను అగాధం లోకి నెట్టిపడేసిందని అన్నారు.ఏ ప్రభుత్వం అయినా ఏ అధికా రులైనా కూడా ఇంతవరకుఏ విధంగానూ మత్స్యకారులను ఆదుకోలేదనిఇకనైనా ప్రభుత్వ స్పందించి మత్స్యకారులకున్యా యం చేయాలని అన్నారు.జూన్ జూలైలో చెరువులకు పంపిణీ చేసే చేప పిల్లలు నవంబర్ డిసెంబర్ సమయంలో పంపిణీ చేయడం వల్లచేపలు పట్టే సమయంలో చేప పిల్లలు చెరువులలోకి విడుదల చేయడం దురదృష్టకరమ నిఅన్నారు.ప్రభుత్వం ముదిరాజులను బిసి-డి నుండి బీసీఏ లోకి మార్చాలని,గత ప్రభుత్వ మాదిరిగానే 1000 కోట్లతోమత్స్య కార్పోరేషన్ ఏర్పాటుచేయమంటే 50 కోట్లతోమత్స్య కార్పొరేషన్ఏర్పాటు చేశారని దానిని ప్రభుత్వంపట్టిం చుకొని వేయికోట్లతో కార్పొరేషన్ పునరుద్ధరించాలని అన్నా రు. ముదిరాజులుఎంత శాతం ఉంటే అన్ని సీట్లు ముదిరాజులకు కేటాయిం చాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అత్యధిక మెజారిటీ ఉన్న ముదిరాజు లుఏ ప్రభుత్వం అయినా ఏ పార్టీ నాయకులైన ముదిరాజులకు ఎక్కువ సీట్లు కేటాయించిన వారివైపే ముదిరాజులు నిలబడతామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ముదిరాజులను ఆదుకోకపోతే ముదిరాజుల పోరాటాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుస్స యాకయ్య, నారాబోయినమల్లయ్య, బత్తినిమల్లయ్య, కోల యాకన్నా, ఇండ్ల అనిల్, కోలఉప్ప లయ్య కోల చంద్రయ్య,టి వెంకన్న,కోల పూలమ్మ,కోల లలిత, బత్తిని నరసయ్య,తోట సునీల్ ,తోట సురేష్,నారా బోయిన గుట్టయ్య, నరేష్ ,పిడుగుమురళి,పిట్టల మురళి,పిడుగు ఉప్పలయ్య, యాకన్న,చెన్నబోయిన శ్రీనివాస్,నైనాల గ్రామస్తులుచిర్రా శ్రీనివాస్, దండంపెల్లి వెంకట సాయిలు ,పెరుమాండ్ల ఉపేందర్, యాసం వెంకన్న, పెరుమాండ్ల సమరం భాయ్, తదితరులు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణకు మునుపు మండలంలోని నైనాల గ్రామసొసైటీ అధ్యక్షులుబత్తిని వెంకన్న,ఆలేరు సొసైటీ అధ్యక్షులు బాదం ఉప్పలయ్య,బ్రాహ్మణ కొత్త పెల్లి సొసైటీ అధ్యక్షులుపిట్టల యాకయ్య, పార్వతమ్మ గూడెం సొసైటీ అధ్యక్షులు జలక వీరయ్య,శ్రీరామగిరి సొసైటీ అధ్యక్షులు ఆవుల వెంకన్న,ఎర్రబెల్లి గూడెం సొసైటీ అధ్యక్షులు బండారి మల్లయ్యలు జెండా ఆవిష్కరణ చేసి ముదిరాజుల ఐక్యతను చాటారు.





## రామప్పను సందర్శించిన కేంద్ర సహాయ మంత్రి



వెంకటాపూర్(రామప్ప) నవంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని గురువారం కేంద్ర సహాయ మంత్రి నుముబెన్ జయంతి భాయ్ బంబానియా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు కలెక్టర్ టిఎస్ దివాకర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతంపలికారు. రామప్ప దేవాలయ ప్రాంగణంలో కేంద్రమంత్రి పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం స్వామివారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు చేశారు. రామప్ప దేవాలయ ప్రత్యేకత అయినటువంటి నీటిపై తేలియాడే ఇటుక గూర్చి, ఆలయ చరిత్ర, శిల్ప సంపద విశిష్టతల గూర్చి ఆలయ గైడ్లు కూలకుశంగా కేంద్ర మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, డిఎస్పి రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 99శాతం సర్వే పూర్తి

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



జనగామ అర్బన్, నవంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లాలో 99శాతం సమగ్ర ఇంటింటి సర్వే పూర్తి అయినట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తెలిపారు. జనగామ జిల్లాలో ఇంకను సర్వే చేయించుకొని వారు తప్పని సరిగా సర్వే చేయించు కోవాలన్నారు. సమగ్ర ఇంటింటి సర్వే వివరాలు ఇవ్వని గ్రామాల్లోని ప్రజలు పంచాయతీ సెక్రెటరీ ని సంప్రదించాలని, పట్టణ ప్రజలు మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్ ను సంప్రదించి సహకరించాలన్నారు. ఒకటి రెండు రోజులలో సర్వే చేయించుకోవాలన్నారు. ఇది ప్రతి ఒక్కరూ గమనించి ఒక మంచి సదవకాశంగా భావించాలన్నారు.



## స్కిల్ డెవలప్ మెంట్ కొరకు భవనాల పరిశీలన

దామెర సూర్య(మేజర్ న్యూస్) మహిళా సంఘాలలోని మహిళలకు స్కిల్లింగ్ మరియు వ్యాపార అభివృద్ధికి మద్దతు అందించే ఉద్దేశంతో నేడు పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డితో విహబ్ ఫౌండేషన్ సీఈవో సీతాపల్లోచోళ్ళవివిధ భవనాలను పరిశీలించారు. మహిళలు తమ వ్యక్తిగత వ్యాపారాలు మరియు సామూహిక వ్యాపారాలను స్థాపించి మరియు వాటిని అభివృద్ధి చేసుకునేందుకు కావలసిన మద్దతును అందించడానికి విహబ్ ఫౌండేషన్ త్వరలో వివిధ ప్రాజెక్టులను ప్రారంభిస్తుందని, దీనిలో భాగంగా నేడు దామెరలో ఉన్న వివిధ ప్రభుత్వ భవనాలను పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి,విహబ్ ఫౌండేషన్ సీఈఓ సీతా పళ్ళొచల్ల,డైరెక్టర్ జాహిద్అక్కర్,అసోసియేట్ డైరెక్టర్ ఊహ సజ్జ,పలు ప్రభుత్వ భవనాలను సందర్శించారు.మహిళలు మరియు మహిళా సంఘాలు తమ వ్యాపార సంస్థలను ఏర్పాటు చేయడానికి మరియు వ్యాపారం అభివృద్ధికి సంబంధించిన ప్రాడక్ట్ డెవలప్మెంట్,బ్రాండింగ్ మార్కెటింగ్,ఫండింగ్ లాంటి వివిధ సౌకర్యాలు కల్పించడానికి త్వరలోనే ప్రాజెక్టును ప్రారంభిస్థామన్నారు. దీనికి సంబంధించిన ప్రాజెక్టు ప్లానింగ్ భవనాల యొక్క రీడిజైనింగ్ మహిళల ఎంపిక లాంటి పలు కార్యక్రమాలను త్వరలోనే ప్రారంభిస్తామని సీతాపళ్ళచోళ్ళ తెలిపారు.మహిళా సమాఖ్య సభ్యులకు ఈ ప్రాజెక్టులో అవసరమైన వ్యాపార అభివృద్ధికి సంబంధించిన సౌకర్యాలు సదుపాయాలు దొరుకుతాయని మరియు వారు విజయవంతంగా తమ సామూహిక వ్యాపారాలను ప్రారంభించి వాటిని అభివృద్ధి చేసుకొనెవీలుంటుందని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విహబ్ ప్రాజెక్టు మేనేజర్ గురుప్రసన్న శ్రీరామ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయిరాం, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ జ్యోత్స్న,మహిళా సర్ఫ్ సమాఖ్య సంబంధించిన అధికారులు,ఎమ్మార్వో జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ పాలేపాక శ్రీనివాస్,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# జంగాలపల్లి గ్రామాన్ని సందర్శించిన నిమ్స్ వైద్య బృందం

### మూఢనమ్మకాలతో జీవితాలను వ్యర్థం చేసుకోవద్దని హితవు

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 21 (మేజర్ న్యూస్): మూఢనమ్మకాలతో, దయ్యాల భయంతో హడలెత్తిపోయి బితిల్లిన గ్రామస్తుల్లో ధైర్యం నింపేందుకు గురువారం నిమ్స్ వైద్య బృందం జంగాలపల్లి గ్రామాన్ని సందర్శించింది. ములుగు జిల్లాలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పరిధిలోని జంగాలపల్లి గ్రామాన్ని నిమ్స్ వైద్య బృందము సందర్శించింది. జంగాలపల్లి గ్రామంలో గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని, అవగాహన సదస్సును పరిశీలించి, వైద్య సిబ్బంది అందించిన, సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంతేగాక అక్కడికి వచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నాటు వైద్యులను సంప్రదించి వైద్యము తీసుకొని ప్రాణాల మీదికి కొని తెచ్చుకోకూడదని, అవసరానికి మించి రెగ్యులర్గా పెయిన్ కిల్లర్ వాడకూడదని, అనారోగ్యము ఉన్నట్లయితే ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్లచే చికిత్స చేయించుకోవాలని సూచించారు. మూడు రోజులు అందించిన సేవలు, రక్త పరీక్షల రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందిని అభినందించారు. అటు తరువాత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులను టీ హబ్ కేంద్రాన్ని, రేడియోలోజి హబ్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ పవన్ కుమార్,



రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ ప్రసాద్, ఇంచార్జ్ మాస్ మీడియా అధికారి సంపత్, జిల్లా అసిస్టెంట్ ఆఫీసర్ దుర్గారావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్ రావు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు డాక్టర్ ప్రేమ్ సింగ్, డాక్టర్ నవ్యరాణి, ఆరోగ్య విస్తరణ అధికారి సురేష్ బాబు, సూపర్వైజర్ దేవేందర్, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.







# సైన్స్ తోనే సమగ్ర అభివృద్ధి

### ముగిసిన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు



నెక్కొండ నవంబర్ 21: సైన్స్ తోనే సమాజం మనుగడ ముడిపడి ఉందని, దేశ సమగ్ర అభివృద్ధికి సైన్స్ ఎంతగానో దోహదం చేస్తుందని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, గౌతమి విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ ఆనంతుల మురళీధర్ లు అన్నారు. ఎక్కడ మండల కేంద్రంలోని గౌతమి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో గురువారం చెకుముకి సైన్స్ సంబరాలు లో భాగంగా మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. గౌతమి విద్యానికేతన్ ప్రిన్సిపల్ అనంతల కల్పన, సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల కన్వీనర్ పాక శ్రీనివాస్ లతో కలసి మండల స్థాయి ప్రశ్నపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులలో సైన్స్ పట్ల పాఠశాల స్థాయి నుంచి అభిరుచిని పెంచేందుకు, నూతన ఆవిష్కరణలకు ఇలాంటి ఫ్రెండ్స్ కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ప్రిన్సిపల్ కల్పన మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ వైఖరులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మండల కన్వీనర్ పాక శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో 11 పాఠశాలల విద్యార్థులు మండల స్థాయి పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు సంపత్, బాబు,యాకయ్య, విజయభాస్కర్, ఐలయ్య, భవాని, శ్రీనివాస్, మధుకర్ రెడ్డి ,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా సీనియర్స్ మహిళల కబడ్డీ సెలెక్షన్స్

వర్దన్నపేట, 21 నవంబర్(మేజర్ న్యూస్ సూర్య); వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23 వతేది శనివారం రోజున మధ్యాహ్నం 2 గంటలకు వరంగల్ జిల్లా మహిళలకు (సీనియర్స్) కబడ్డీ సెలెక్షన్స్ వరంగల్ లోని ఓ సిటీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి,సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్లా ఖాన్,ఉపాధ్యక్షులు, వర్దన్నపేట జోన్,వర్దన్నపేట మండల అధ్యక్షులు మహమ్మద్ సాబీర్ అలీ,ఆర్గనైసింగ్ సెక్రటరీ,వర్దన్నపేట జోన్, వర్దన్నపేట మండల్ జనరల్ సెక్రటరీ నాగెల్లి రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో పాల్గొనే క్రీడాకారిణులు 75 కిలోల లోపు బరువు కలిగి ఉండవలెనన్నారు.ఈ సెలెక్షన్స్ లో అత్యంత ప్రతిభ కలిగిన క్రీడాకారిణులను ఎంపిక చేసి,త్వరలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి మహిళా ఛాంపియన్షిప్ కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొంటారని పేర్కొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు మంచి ఆదరణ

### వర్ధన్నపేటలో సభ్యత్వ నమోదును ప్రారంభించిన పార్టీ ఇంచార్జ్ చాడ మరియ(సురేఖ)



వర్ధన్నపేట, నవంబర్ 21(మేజర్ న్యూస్ సూర్య); తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదుకు వర్దన్నపేట నియోజకవర్గ పరిధిలో ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందని పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియ (సురేఖ) అన్నారు.గురువారం వర్దన్నపేట పట్టణంలో వర్దన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చాడ మరియా సురేఖ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్బంగా పార్టీ ఇంచార్జ్ చాడ మరియా సురేఖ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి చాలామంది కార్యకర్తలు ముందుకు వస్తున్నారని పూర్వ కార్యకర్తలు నాయకులందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ అందరికీ స్వాగతం పలుకుందని కోరారు.





# సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ బాధ్యతాయుతంగా చేపట్టాలి

### జిల్లా వ్యాప్తంగా దాదాపు 100శాతం ఇంటింటా సర్వే

### సర్వే డేటా ఎంట్రీ తీరును పరిశీలించి, ఆపరేటర్లకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 21 (మేజర్ న్యూస్): డేటా ఎంట్రీ ఆపరేటర్లు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా నమోదును ఎలాంటి తప్పులు లేకుండా బాధ్యతాయుతంగా పక్కగా చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో గల భవనంలో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తీరును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఎంట్రీ నమోదుకు లాగిన్ ఇవ్వడం జరిగినదని, డేటా ఎంట్రీ బాధ్యతాయుతంగా తప్పులు లేకుండా పక్కాగా చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 100శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యూమనేటర్లకు ప్రజలు సహకరించారని సర్వే వేగవంతంగా పూర్తి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంపీఓ రహీం, ఈడిఎం దేవేందర్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం,సంక్షేమమే టఫ్ ధ్యేయం

### వర్దన్నపేటలో మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

వర్దన్నపేట,నవంబర్21(మేజర్ న్యూస్ సూర్య); కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్ కోరారు.గురువారం వర్దన్నపేట నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మహ్మద్ అన్వర్,పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమకారుల మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం అంబేద్కర్ కూడలిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ చేపట్టబోతున్న మహా పాదయాత్ర పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 27,28తేదీలలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కరీంనగర్ నుండి వేములవాడ వరకు తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ మహా పాదయాత్ర చేయబోతున్నారని తెలిపారు.ఈ పాదయాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా



ఉన్న ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు,ఉద్యమకారులకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు గుర్తింపు కరువైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఉద్యమకారులను గుర్తించి వారికి అండగా ఉంటామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పటికి సంవత్సరం కావస్తున్న ఉద్యమకారులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకపోవడం దారుమని అన్నారు.తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం, పునర్నిర్మాణమే ధ్యేయంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా మహిళ అధ్యక్షురాలు వంటల మల్లక్క,జిల్లా మీడియా అధికార ప్రతినిధి నర్మెట యాదగిరి,జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్వరం వేణు,కార్యదర్శి గోక రాజు,వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు రమేష్,ఉద్యమకారులు ఐత ప్రవీణ్ కుమార్,బొజ్జ ప్రభాకర్,తోటకూరి శ్రీధర్,జడ సతీష్,కర్ర శ్రీనివాస్ రెడ్డి,మాడిశెట్టి లక్ష్మణ్,గడ్డం అశోక్,మార్త సారంగపాణి,బిక్షపతి,కేదారి,బక్కతట్ల రాజు యాదవ్,శ్రీనివాస్ యాదవ్,గడ్డం సంతోష్, ఆనందం,ఆరెల్లి నాగార్జున, కోమాండ్ల వెంకట్ రెడ్డి, విలాసారపు వెంకట్,ఖాసీమ్,బచ్చల సాయన్న, షబ్బీర్,కంజర్ల మహేశ్,వన్నాల శ్రీనివాస్,రాయపర్తి మండల అధ్యక్షులు ఎలగందుల శ్యాం సుందర్, జిల్లా ఉపాధ్యక్షులు సుగాని వెంకటేశ్వర్లు,నెక్కొండ అధ్యక్షుడు సంపత్ రెడ్డిలతోపాటు వర్ధన్నపేట, రాయపర్తి,పర్వతగిరి,మండలాలకు చెందిన ఉద్యమకారులు,తదితరులు పాల్గొన్నారు.

# అమీనాబాద్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్

### రూ. 26 లక్షల విలువగల టెంట్లు, డీజే డెకరేషన్ వస్తు సామాగ్రి దగ్ధం

చెన్నారావుపేట నవంబర్ 21 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అమీనాబాద్ గ్రామంలో పోతరాజు మహేష్ ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో రూ. 26 లక్షల వస్తు సామాగ్రి దగ్ధమైన సంఘటన గురువారం ఉదయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... ఇదే గ్రామానికి చెందిన పోతరాజు మహేష్ టెంట్ హౌస్, డీజే, డెకరేషన్స్ నిర్వహించుకుంటూ జీవనం గడుపుతు న్నాడు. మహేష్ తండ్రి కొమురయ్య అనారోగ్యానికి గురై హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మహేష్ కూడా తన తండ్రి తో పాటు ఆసుపత్రి వద్దే ఉన్నాడు. బుధవారం రాత్రి 9 గంటల సమయంలో ఇంట్లో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీంతో చెలరేగిన మంటలతో ఇంట్లో ఉన్న టెంట్లు, డీజే బాక్సులు, సౌండ్ సిస్టంలు, సుమారు 600 కుర్చీలు, డెకరేషన్ వస్తువులు, ఇతర వస్తు సామాగ్రి మొత్తం సుమారు రూ. 26 లక్షల విలువైన వస్తువులు కాలి బూడిదయ్యాయి. టెంటు సామాన్లు నిల్వచేసిన ఇంటి గదులు కూడా మంటలతో పూర్తిగా దెబ్బతిన్నాయి. మంటలు విస్తృతంగా వ్యాప్తి చెందడంతో గమనించిన చుట్టుపక్కల వారు మంటలను ఆర్పేందుకు ప్రయత్నం చేశారు. మంటలు అధికంగా వ్యాప్తి చెందడంతో నర్సంపేట అగ్నిమాపక శాఖ వారికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఫైర్ ఇంజన్ తో వచ్చి మంటలను ఆర్పి వేశారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధితుడు పోతరాజు మహేష్ రోధిస్తూ తెలిపాడు. ఈ మేరకు బాధితుడు మహేష్ చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో ఉన్న వస్తు సామాగ్రి మొత్తం ఖాళీ బూడిదవడంతో కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు పలువురిని కంట తడి పెట్టించింది.









# వరుస దొంగతనాల కేసును చేదించిన పోలీసులు



**నిందితుడైన మైనర్ బాలుడి అరెస్టు**

**ఆన్ లైన్ బెట్టింగ్ డబ్బుల కోసం వరుస దొంగతనాలు**

**కేసును తప్పుదోవ పట్టించేందుకు తన ఇంట్లోనే దొంగతనం నాటకం**

**15రోజుల పాటు శ్రమించిన పోలీసులు**

**వెండి నగలు నగదు స్వాధీనం**

**విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన చిట్యాల సిఐ డి మల్లేష్**

గణపురం (రూరల్) నవంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో సంచలనం సృష్టించిన వరస దొంగతనాల కేసులు 15 రోజులపాటు శ్రమించి పోలీసులు ఛేదించారు. ఆన్ లైన్ బెట్టింగ్ కు అలవాటు పడిన ఓ మైనర్ బాలుడు ఈ దొంగతనాలకు పాల్పడినట్టు పోలీసులు నిర్ధారించి అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కి పంపారు. గురువారం చిట్యాల సిఐ డి మల్లేష్, స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. మండల కేంద్రంలోని నాగ వీధి లోని 6 పైల్వాన్ కుటుంబాల ఇళ్లలో రాత్రు లు తాళాలు పగుల గొట్టి దొంగతనాలు జరిగాయని దీంతో భూపాలపల్లి డి.ఎస్.పి అవిరినేని సంపత్ రావు ఆదేశాలతో గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తమ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం వేట ప్రారంభించారు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం 1:30 గంటలకు గణపురం మార్కెట్ ఏరియాలో పక్కా సమాచారంతో మైనర్ బాలున్ని పట్టుకుని విచారించగ, తన తండ్రి సౌదీ కి వెళ్ళాడని తల్లి వివిధ ప్రాంతాల్లో తిరు గుతూ బోల్ల వ్యాపారం చేస్తుండగా తాను ఒక్కడే ఇంటి వద్ద ఉంటు ఆన్ లైన్ లో బెట్టింగ్, పేకాట, కోడిపంధాలు ఆడుతూ అప్పుడప్పుడు మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవాడని సిఐ వివరించారు. తన అవసరాల కోసం డబ్బులు లేక అతని వీదిలోని ఫైల్ మాన్ వారు వ్యాపారం కోసం ఇతర ప్రాంతాలకు వెల్లడం వల్ల ఇండ్లకు తాళలు వేసిపోతారని గుర్తించి. ఆ ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనం చేసి డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గత 20 రోజుల క్రితం ఎస్.కె చోటమియా అతని కొడుకులు.జానీ, మొయి నొద్దీన్, లో ఇళ్లలో దొంగతనంచేసి వెండి బంగారు ఆభరణాలు దొంగిలించాడని సిఐ మల్లేష్ వివరించారు వారం రోజుల క్రితం ఎస్.కెసలీం, చంద్ పాషా, కనుకుంట్ల శైలజ, కనుకుంట్ల నరేశ్ ఇండ్లలో దొంగతనాలు చేసి తన మీద ఎటువంటి అనుమానం రాకుండా తన ఇంట్లో కూడా దొంగతనం జరిగినట్టుగా తన ఇంటి తలుపులు బీరువాలు పగలగొట్టి గ్రామస్థులను నమ్మించే ప్రయత్నం చేశాడన్నారు. అరెస్టు చేసిన మైనర్ బాలుడి నుండి 5 వేల నగదు, 25 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

**కేసును చేదించిన అధికారులకు సిబ్బందికి ఎస్పి అభినందనలు**

గణపురం పోలీసులు గణపురం మండల కేంద్రంలో వరుస దొంగతనాలను చేస్తున్న మైనర్ బాలున్ని 15 రోజులపాటు శ్రమించి పట్టుకున్న చిట్యాల సిఐ డి మల్లేష్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని, సిసిఎస్ సిబ్బందిని భూపాల పల్లి ఎస్.పి కిరణ్ కారే, ప్రత్యేకంగా అభినందించారు.



# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సదుపాయాల కల్పనపై ఆదేశాలు

రేగొండ, నవంబర్ 21(మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రంలోని రూపురెడ్డిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతుల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించి, కొన్ని కీలక ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్నివిధమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే, వాటిని తక్షణమే పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రాల ఇంచార్జీలదేనని ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు వస్తే సహించబోమని, ఏమైనా లోపాలు తలెత్తితే ఇంచార్జీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను



ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.తేమ శాతం 17 వచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే, ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని వెంటనే తరలించాల్సిందిగా ఆదేశించారు. మిల్లులో జాప్యం జరగకుండా పర్యవేక్షణ కోసం ప్రత్యేక సిబ్బందిని



నియమించాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికార యంత్రాంగానికి సహకారాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. అంతకు ముందు రూపిరెడ్డిపల్లి రైతు సహకార సంఘం లో ఆరబోసిన ధాన్యం రాసులను పరిశీలించి, తేమ శాతాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, డిఎస్పీ సంపత్ రావు, రైతు సహకార సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి, పిఏసీఎస్ సీఈఓ జగన్మోహన్, కొనుగోలు కేంద్రం ఇంచార్జి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన అధికారిణి

మొదటి పేజీ తరువాయి..



దానికి సంబంధించిన డ్రాఫ్ట్ కాపీ అడుగగా టి పా కింద 5 వేలు రూపాయలు కట్టారు. 20 వేల రూపాయలు తనకు ఇస్తేనే డ్రాఫ్ట్ మ్యాప్ ఇస్తానని డిమాండ్ చేయడం తో ఏసీబీ నీ ఆశ్రయించి. డిఎస్పీ సాయిలు సిఐ లు రాజు, రఘు లు పాల్గొని భాదితున్ని 20 వేల రూపాయలు ఇస్తుండగా పట్టుకున్నారు. సదరు ఉద్యోగి ఉద్యోగుల సంఘం ప్రతినిధి గా వుంటూ ఇలాంటి అవినీతి చేయడం తో ఇదేమి పద్ధతి అని ముక్కున వేలేసుకుంటున్నారు మిగతా ఉద్యోగులు ఈమె కాక ఇంకా చాలా మంది అవినీతి పాల్పడే ఉద్యోగులు కలెక్టరేట్ లో తిష్ట వేసి కుర్చుంటున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.



## పోలీస్ కీర్తి ప్రతిష్టలు పెంపొందించే రీతిలో

# ప్రజా సేవకు అంకితం కావాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: పోలీసులు శాంతి భద్రతల పరి రక్షిస్తూ, పోలీస్ కీర్తి ప్రతిష్టలు పెంపొందించే దిశగా నిరంతరం ప్రజల సేవకు అంకితం కావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల కు పిలుపునిచ్చారు. తోమ్మిది నెలల శిక్షణ పూర్తి చేసుకున్న 246 మంది స్టైఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళ (సివిల్) పాసింగ్ అవుట్ పరేడ్ను(దీక్షాంత్ పెరేడ్) గురువారం మడికొండలోని సిటి పోలీస్ శిక్షణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హజరై ముందుగా ట్రైనీ కానిస్టేబుళ్ళ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విధి నిర్వహణలో వివక్ష చూపమని, తమ సేవలతో దేశ ప్రతిష్టలను పెంచుదామని శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైనీ కానిస్టేబుళ్ళ చేత సిటిసి ప్రిన్సిపాల్ రవి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది పోలీసులు మాత్రమేనని, నేటి శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్ళు ఈరోజు నుండి పోలీస్ శాఖలో పూర్తి బాధ్యతలు చేపట్టేందుకు సిద్దమయ్యారని పేర్కొన్నారు. ముఖ్యంగా శాంతి భద్రతలను పరి రక్షించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, అలాగే ప్రజల హక్కులు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజల తో స్నేహ పూర్వకంగా వ్యహరించాల్సి ఉంటుందని చెప్పారు. అలాగే క్రమశిక్షణ అనేది ప్రతి పోలీస్ అధికారికి ముఖ్యమని గుర్తించు కోవాలని, శిక్షణ సమయంలో అనుసరించిన క్రమశిక్షణను రాబోవు రోజుల్లో కూడా అనుసరించాలని తెలిపారు. అనునిత్యం విధి నిర్వహణలో ఎదురయ్యే పని ఒత్తిడితో పాటు ప్రతికూల పరిస్థితులలో కూడా భాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రలోభాలకు లొంగకుండా నీతి, నిజాయితీ విధులు నిర్వహించే పోలీసులకు సమాజంలో గౌర వ మర్యాదలు పెరగడంతో పాటు, అధికా రుల గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఉన్నత చదువులు చదివి నైపుణ్యంతో పని చేయాలనుకున్న వారికి పోలీస్ శాఖలో వివిధ విభాగాల్లో పనిచేసేందుకు అవకాశాలు అధికమని తెలిపారు. నూతన పరిజ్ఞానంపై మరింత పట్టు సాధించడంతో పాటు, కొత్త చట్టాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ



తెలంగా రాష్ట్ర పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపర జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని సిపి ట్రైనీ కానిస్టేబుళ్ళకు తెలిపారు.అంతకు ముందు శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ మాట్లాడతూ ఉమ్మడి మహబూబూబ్నగర్ జిల్లాకు చెందిన ట్రైనీ కానిస్టేబుళ్ళకు గత ఫిబ్రవరి మాసంలో ప్రారంభమైన తొమ్మిది నెలల పోలీస్ శిక్షణ సమయంలో ట్రైనీ కానిస్టేబుళ్ళకు పరిపాలన, డాక్యుమెంటేషన్, వ్యక్తిత్వ వికాసం. లా అండ్ ఆర్డర్, ఇంటెలిజెన్స్, అంతర్గత భద్రత, పోలీస్ చట్టాలు, దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్ మరియు ఫోరెన్సిక్ మెడిసిన్, అవుట్డోర్స్, ఫిజికల్ ట్రైనింగ్, స్క్వాడ్ డ్రిల్, ఆరమ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, టియర్ గ్యాస్ మరియు మాబ్ ఆపరేషన్లు, వెపన్ ట్రైనింగ్, ఫీల్ క్రాఫ్ట్,ట్రాఫిక్, ఫస్ట్ ఎయిడ్, పోలీస్ అప్లికేషన్ల వినియోగం మొదలైన అంశాల్లో ట్రైనీ కానిస్టేబుళ్ళకు శిక్షణ అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణలో ప్రతిభ కనబరిచిన నాగరాజు, రవి,శశిధర్ గౌడ్లకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు.కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి, శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రమణబాబు, ఎసిపిలు తిరుమల్, సురేంద్ర, అనంతయ్య, ఆర్.ఐ ఉదయ్భాస్కర్, శ్రీనివాస్, శ్రీధర్, స్వర్ణరాజ్, ఇన్స్పెక్టర్లు రవికుమార్,మంగీలాల్, కిషన్తో పాటు ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇన్డోర్,ఆవుట్డోర్ సిబ్బందితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలి






### మహిళలు ఆర్దికంగా అభివృద్ధి చెందాలి

### త్వరలో మహిళా ఆర్థిక సాధికారిక సెంటర్ లు ఏర్పాటు

### మహిళా ఆర్థిక సాధికారితకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

గీసుగొండ(సంగెం)నవంబర్ 21 మేజర్ న్యూస్(సూర్య): ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలని,ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా ఆర్థిక సాధికారితకు కృషి చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సంగెం మండల కేంద్రంలో నిరుప యోగంగా ఉన్న గిరిజన బాలుర వసతి గృహన్ని మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ సీత పళచోళ్ల తో పాటు వారి బృందం గురువారం సందర్శించారు.వసతి గృహాన్ని కలియ తిరిగి వారు పరిశీలించారు.సంగెం మండల కేంద్రానికి విచ్చేసిన మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ సీత పళచోళ్ల తో పాటు వారి బృందానికి మండల సమైక్య నాయకులు స్వాగతం పలుకి పుష్పగుచ్ఛం అందించి శాల్వా కప్పి సత్కరించారు.అనంతరం మండల కేంద్రంలోని శాంతి మండల సమైక్య కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్దికంగా అభివృద్ధి చెందడం ద్వారా వారి కుటుంబాలు అభివృద్ధి చెందడమేకాక సామాజికాభివృద్ధి సాధ్యమని అన్నారు.ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలని ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా ఆర్థిక సాధికారితకు కృషి చేస్తుందని అన్నారు.ఉన్న వనరులను ఉపయోగించుకొని మహిళల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని అందుకు మహిళల భాగస్వామ్యం అవసరమని అన్నారు. సంగెం,గీసుకొండ మండలాలకు ఒకటి,ఆత్మకూర్, దామెర మండలాలకు ఒకటి మహిళా ఆర్థిక సాధికారిక సెంటర్ కావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబును అడిగిన వెంటనే ఆశాఖా సీఈఓ సీతతో పాటు వారి టీం ను పంపి పరిశీలనకు రావడం పట్ల మంత్రి శ్రీధర్ బాబుకి ఎంఎల్ఏ కృతజ్ఞతలు తెలిపారు.మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ సీత పళచోళ్ల మాట్లాడుతూమహిళలు ముందుకు వెళితే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు.మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా తమ సంస్థ కృషి చేస్తుందని అన్నారు .స్కిల్ డెవలప్మెంట్ తో పాటు ప్రభుత్వ పరంగా మహిళలకు అందిస్తున్న పథకాలను పట్ల మహిళలకు అవగాహన పెంచడంతోపాటు మార్కెటింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి మహిళలు ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తామని అన్నారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి విజన్ చాలా బాగుందని పట్టుదలతో పని చేసే మంచి నాయకుడు ఉండడం ఈ ప్రాంత మహిళల అదృష్టం అని అన్నారు.ఃకార్యక్రమంలో మహిళలు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

### జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మోతె ఇంద్రసేనారెడ్డి

### విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్



చెన్నారావుపేట నవంబర్ 21 (సూర్య మేజర్ న్యూస్): విద్యార్థులు బాల్య దశ నుండే శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మోతె ఇంద్రసేనారెడ్డి అన్నారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి సైన్స్ చెకుముకి టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని పర్యావరణ పరిరక్షణకు పాటుప డాలని జీవ వైవిధ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జంక్ ఫుడ్, కూల్ డ్రింక్స్ కు దూరంగా ఉండాలని పర్యావరణానికి ముప్పు కలిగే ప్లాస్టిక్ ను వాడ రాదని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ బయటకి వస్తుందని అన్నారు. చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన చెన్నారావుపేట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు సౌమ్య, ఆనంది, అక్షిత్, గురుకుల పాఠశాల నుండి షణ్ముఖ ప్రియ, కీర్తన, వర్ష, సిద్ధార్థ గురుకుల పాఠశాల నుండి జస్వంత్, అనీష్, శశాంక్ లకు సర్టిఫికెట్లు అందించి అభినందించారు. ఈనెల 28న నర్సంపేట లోని మహేశ్వరం గ్రామంలో ఉన్న శివాని పబ్లిక్ స్కూల్ లో జిల్లా స్థాయి చెకుముకి పోటీలు జరుగుతాయని ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఇన్చార్జి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదునూరి రవీందర్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ అనిల్ కుమార్ చౌదరి, ఉపాధ్యాయులు సురేష్, శ్రీనివాస్ రెడ్డి, లావణ్య, రామకృష్ణ, విజయ్, సత్య ప్రకాష్, గైడ్ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ టాలెంట్ టెస్ట్ లో సత్తా చాటిన గౌతమి విద్యానికేతన్ విద్యార్థులు



నెక్కొండ నవంబర్ 21: చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి నెక్కొండ గౌతమి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. చెకుముకి సైన్సు సంబరాలలో భాగంగా గురువారం నిర్వహించిన టాలెంట్ టెస్టులో ప్రైవేట్ పాఠశాలల విభాగంలో పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ అనంతరం మురళీధర్, ప్రిన్సిపల్ కల్పన తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల కన్వీనర్ లో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ ,పాక శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## మండల స్థాయి విజేతలు వీరే...



నెక్కొండ నవంబర్ 21: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పోటీలలో మూడు జట్లు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి అర్హత సాధించినట్లు పోటీల కన్వీనర్లు జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, పాక శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు ఆశ్రమ పాఠశాలల విభాగంలో మూడు జట్లు ఎంపికయ్యాయన్నారు. ప్రైవేటు పాఠశాలల విభాగము నుండి గౌతమీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎండి తన్వీర్, టి అభినవ్, డి విరించి రామన్ , ఆశ్రమ పాఠశాలల విభాగంలో టీఎస్ఆర్ఎస్ జెసి విద్యార్థినిలుఎన్ అక్షిత, ఏ లక్ష్మి ప్రణతి, ఆర్ హర్షిత , జెడ్పి పాఠశాలల విభాగంలో జెడ్పిహెచ్ఎస్ సూరిపల్లి విద్యార్థులు టీ చరణ్, కె అంజు శ్రీ, కె నిశాంత్ లో ఎంపికయ్యారన్నారు. విజేతలకు ప్రశంసా పత్రాలను బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌతమి హై స్కూల్ కరస్పాండెంట్ అనంతుల మురళీధర్, ప్రిన్సిపల్ కల్పన, ఉపాధ్యాయులు మధుకర్ రెడ్డి దయాకర్ ఐలయ్య భవాని బాబు యాకయ్య రమేష్ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ లైన్మెన్ ఐలయ్య దంపతులకు ఘన సన్మానం



రేగొండ, నవంబర్ 21(మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని గుడాడ్ పల్లి గ్రామంలో శ్రీ సీతారామ, లక్ష్మణ మరియు ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా..భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. కాగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విద్యుత్ శాఖ లైన్మెన్ భోగి ఐలయ్య-సునీత దంపతులు దేవాలయాన్ని సందర్శించి మొక్కులను సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు లైన్మెన్ భోగి ఐలయ్య-సునీత దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి.మెమొంటోను అందజేశారు.

# సిపిఎం మూడవ మహాసభలు ప్రారంభం



భూపాలపల్లి రూరల్ నంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ మూడో మహాసభలు కామ్రేడ్ సీతారామయ్య చూరి నగర్ లో సింగరేణి ఫంక్షన్ హాల్ కృష్ణ కాలనీ లో ప్రారంభించినట్లు సిపిఐఎం జిల్లా నాయకులు పేర్కొన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంప్యూటర్ రాజయ్య జెండా ఆవిష్కరించారు. అమరవీరులకు కామ్రేడ్ సీతారామ ఏచూరి కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మహాసభకు కామ్రేడ్ వెలిశెట్టి రాజయ్య అధ్యక్షత వహించారు. కమిటీ సభ్యులు జి.నాగయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు జే.వెంకటేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కమిటీ నాయకులు నాగయ్య మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈ జిల్లాకు రైల్వే మార్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని సింగరేణి జనకో ఆధారిత పరిశ్రమలైన బొగ్గు శుద్ధి కర్మాగారం ఎరువుల కారుమాగారం సిమెంటు కార్బన్గారం ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంపేటి రాజయ్య ,చెన్నూరు రమేష్, పోలం రాజేందర్, వెలిసేటి రాజయ్య ,గుర్రం దేవేందర్, సంఘం ప్రీతి, ఆతుకూరి శ్రీకాంత్ ,వందమంది మహాసభ ప్రతినిధులు పాల్గొన్నారు.

# లింగగిరిలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

### ముదిరాజ్ జెండాను ఆవిష్కరించిన ముదిరాజ్ సంఘం

### మండల అధ్యక్షులు హంస విజయరామరాజు

చెన్నారావుపేట నవంబర్ 21 (సూర్య మేజర్ న్యూస్): ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలోని లింగగిరి గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ జెండాను ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు హంస విజయరామరాజు ఆవిష్కరించారు. ముదిరాజ్ కులస్తులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లింగగిరి మత్స్య పారిశ్రామిక సంఘం సొసైటీ చైర్మన్ సాదబోయిన రాజు, ముదిరాజ్ సంఘం కుల పెద్ద మనుషులు తాడెం రామచంద్రు, సాదబోయిన అశోక్, కర్కాల రాములు, మేడబోయిన సదయ్య, బొందయ్య, దాసరి అశోక్, వేణు, కుమార్, విజయ్ కాంత్, ఐలయ్య, శోభన్, భద్రయ్య, శ్రీకాంత్, కిరణ్, రాజ్



కుమార్, బిక్షపతి, సంపత్, యాకయ్య, అశోక్, కుల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



### విద్యా,వైద్యం,ఉపాధి,ఇల్లు,భూమి అనే డిమాండ్లను

## ప్రజలకు ఉచితంగా అందించాలి

### ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డా విశారాదన్ మహారాజ్

నర్సింహులపేట నవంబర్ 21 సూర్యా మేజర్ న్యూస్. విద్యా, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి అని డిమాండ్లను ప్రజలకు ఉచితంగా అందించాలి. డాక్టర్ విశారదన్ మహారాజ్. బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ గద్దల సంజీవ కు విశారాదన్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జిల్లా, మండలాల అధికారులకు వినతి పత్రాల అందజేత కార్యక్రమంలో భాగంగా ఈ 5 డిమాండ్ లను ప్రజలకు ఉచితంగా అందించాలని మండల డిప్యూటీ తహసీల్దార్ గద్దల సంజీవకు మండల అధ్యక్షులు కొమ్ము ఎల్లయ్య మహారాజ్, నేతృత్వం లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీకాంత్ మహారాజ్, జిల్లా నాయకులు రాంపాక సుధాకర్ మహారాజ్, హెచ్చు రాజేష్ కుమార్ మహారాజ్ పాల్గొన్నారు.



### ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

రాయపర్తి,నవంబర్ 21 (మేజర్ న్యూస్ సూర్య):మండలం కొత్తూరు , గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ,పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరు ,దూడల ప్రదర్శణ (కృత్రిమ గర్భధారణ చేయడం ద్వారా జన్మించిన దూడలు ) పాల పోటీలను గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి పశువైద్యాధికారి డాక్టర్ సుధారాణి పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ శిబిరంలో 98 పశువులు రాగా 17ఎదుకు రాని, 52 దూడలకు నట్టల నివారణ మరియు క్యాల్షియం టానిక్ లు, మినరల్ మిక్షర్, మందులు, సూదులు,6 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు శిబిరంలో ఒగ్గ లక్ష్మణ్ తొర్రూర్ ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ ఽఅనిల్ , గోపాల మిత్రులు ,ఇఏ. రమేష్, ఆ. రమేష్, సరే. గోపాల్, వ శృతి గ్రామ పాడి రైతులు , రాజేంద్రప్రసాద్,సంబశివ రావు, రంగారావు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## మటన్, చికెన్ సెంటర్లను తరలించాలి

### మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం

### అందజేసిన సిపిఐ నాయకులు

భూపాలపల్లి రూరల్ నవంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మటన్,చికెన్ సెంటర్ యాజమాన్యంల పై చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణం లోని మటన్,చికెన్ సెంటర్లు పరిశుభ్రమైన మాంసాన్ని విక్రాయించడం లేదన్నారు. ముఖ్యంగా ఆరోగ్యమైన మేకలు కోయటం లేదని, మేకల,గొర్రెల సంబంధిత అధికారులు తనిఖీ చేసి ఆరోగ్యమైన వాటిని కోసి విక్రయాలు చేపట్టాలి కానీ అలా జరగటం లేదని అన్నారు. స్లానిటరీ హౌస్ ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మటన్,చికెన్ సెంటర్లు మెయిన్ రోడ్ కు ఉండటం వల్ల దుమ్ము, ధూళి వాలిన మాంసాన్ని విక్రయిస్తున్నారని అన్నారు. ఏ ఒక్క షాపు కు గ్లాస్ గదులు, గోడ గదులు లేవని అన్నారు. చికెన్ మటన్ సెంటర్లకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్ కు వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు. లేని యెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాన్ని చేపడతామని ప్రవీణ్ అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు క్యాతారాజు సతీష్,నూకల చంద్ర మొగిలి, వేముల శ్రీకాంత్,నేరెళ్ల జోసెఫ్, పీక రవి, లొకిని రమేష్, గోనెలా తిరుపతి, ఏకు రాములు తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ప్రజల వద్దకే పాలన బాధితులకు

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్



నర్సింహులపేట నవంబర్ 21 సూర్యా మేజర్ న్యూస్. నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం, ప్రజల వద్దకే పాలన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్. గురువారం మండల కేంద్రానికి చెందిన మొగలగాని రామ్మూర్తి, భూక్య రమేష్, ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురికాగా వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ ఆధ్వర్యంలో 60 వేల రూపాయలు సహాయార్థం మంజూరు చేశారు. గురువారం చెక్కును మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ,ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండాల బిక్షం, చేతుల మీదుగా మొగలగాని రామ్మూర్తి, భూక్య రమేష్, కు అందించారు. ఈ సందర్భంగా జినుకల రమేష్ మాట్లాడుతూ ప్రజాపాలనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సుపరిపాలన అందించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు క్రింది స్థాయిలో అమలుచేసి గ్రామాలను అభివృద్ధి దిశలో ప్రయాణించేలా ప్రతి కార్యకర్త కృషి చేస్తారని పేర్కొన్న.నాటి ఇందిరమ్మ కాలం నుండి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చిందని త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని నిరుపేదలకు లబ్ధి చేకూరేలా కృషి చేస్తామని వారి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాసా యాకయ్య, గౌని యాదగిరి, నిమ్మల శ్రీనివాస్, వీరన్న, రేఖ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం

మంగపేట, నవంబర్ 21, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మం గపేట మండలంలోని కత్తిగూడెం గ్రామంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో వాడ బలిజ సేవా సంఘం మండల అధ్యక్షుడు గౌరారపు రాం ప్రసాద్ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు అంతా కలిసి సంఘ అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. వాడ బలిజ సేవా సంఘం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి సమాజ సేవ శిక్ష

వరంగల్ లీగల్ నవంబర్ 21 :మేజర్ న్యూస్ (సూర్య) మద్యం సేవించి వాహనాన్ని నడిపిన గుండేటి ప్రవీణ్ కు రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి కే.రాజశేఖర్ రెడ్డి గురువారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో బుధవారం పోలీసులు నిర్వహిం చిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారుడు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయాడు. శ్వాస పరీక్ష నిర్వహిం చిన అనంతరం సదరు వ్యక్తి అధిక మోతాదు మద్యం సేవించి వాహ నం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన పోలీసులు గురువారం కోర్టులో హాజరు పరిచారు. విచారణ అనంతరం సదరు వ్యక్తి అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం నేరం గా పేర్కొంటూ రెండు రోజులు సమాజ సేవ చేయాలని న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ సదరు వ్యక్తిని కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి విధించిన శిక్షను అమలుపరిచే క్రమంలో ఆ వ్యక్తిని కాజీపేట సర్కిల్ మున్సిపల్ కమీషనర్ ముందు హాజరు పరిచారు.

## ముంగిమడుగు వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఏవో వినయ్ కుమార్



నర్సింహులపేట నవంబర్ 21 సూర్యా మేజర్ న్యూస్. ముంగిమడుగు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన వినయ్ కుమార్. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు అధిక ధరలు రావటానికి కొన్ని సూచనలు చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఈ వానాకాలం సీజన్ లో వరి పంటకి 33 సన్న రకాలకు 500 రూపాయలు బోనస్ తో కలిపి ఒక కింటా కి 2820 రూపాయలు మద్దతు ధర ప్రకటించింది. అలాగే దొడ్డు రకాల కి 2300 రూపా యలు మద్దతు ధర ప్రకటించింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సన్న రకాలు ఈ క్రింద తెలిపిన విధంగా ఉన్నాయి. రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు1,రైతులు నాణ్యత ప్రమాణాలు కనుగుణంగా తప్పక శుభ్రపరచి తేమ శాతం 17 కన్నా తక్కువ ఉండేటట్లు కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలి.2, సన్న సన్నరకంధాన్యానికి మరియు దొడ్డు దొడ్డు రకం ధాన్యానికి వేరువేరు కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నారు. 3,రైతులు తమ ధాన్యాన్ని శుభ్రపరచిన తర్వాత సన్న రకం కేంద్రాలకు కేటాయించిన ప్రదేశానికి మాత్రమే ధాన్యాన్ని తీసుకొని రావాలి. 4, రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకొని వచ్చేటప్పుడు ఆధార్ కార్డు బ్యాంకు పాస్బుక్ మరియు పట్టాదారు పాసుబుక్ తప్పక తీసుకొని రావాలి. 5,రైతులు తమ ఆధార్ కార్డు లింక్ అయినా మొబైల్ నెంబర్ ని తప్పక తీసుకొని రావాలి.6, రైతులు తమ ధాన్యాన్ని కొను గోలు కేంద్రాలకు తీసుకునే వచ్చేటప్పుడు తప్పక అందుబాటులో ఉం డాలి. 7,ప్రతి ధాన్యం కొనుగోలు వద్ద డయో మైక్రోమీటర్ మరియు తేమ కొలిచే మిషన్ అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.

# శాస్త్ర విజ్ఞానాన్ని పిల్లలు అలవర్చుకోవాలి



## ఎంపీడీవో జి కిషన్ నాయక్

రాయపర్తి నవంబర్ 21(మేజర్ న్యూస్ సూర్య): జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యం లో చెకుముకి సైన్ సంబరాలు మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను మండల కేంద్రం లోని మహాత్మ ఉన్నత పాఠశాల లో గురువారం నిర్వహిం చారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంపీడీవో జి కిషన్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ పిల్లలు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని సైన్సు పట్ల అవగాహన కలిగి ఉండి నిజజీవితంలో వినియోగం జరగాలని అన్నారు.చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా కష్టపడి చదువుకొని జీవితంలో స్థిరపడాలని అన్నారు. చుట్టూ జరుగుతున్న అనేక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండి ఎందుకు? ఏమిటి? ఎలా? అని తార్కికంగా ప్రశ్నించుకొని,మీ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని, ఆలోచించి వాస్తవాన్ని అర్థం చేసుకోవాలని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా సైన్సు రంగంలో జరుగుతున్న అభివృద్ధిని తెలుసుకొని సైన్స్ పట్ల ఆసక్తిని కలిగి శాస్త్రీయ దృక్పథం కలిగిన పౌరునిగా ఎదగాలని కోరారు. చెకుముకి మండల కన్వీనర్ బి. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సైన్స్ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని తెలుసుకొని అర్థం చేసుకొని మన సమాజానికి అనుకూలంగా మార్చుకోవాలని చిన్నప్పటినుంచి శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉపయోగించుకొని మంచి విజ్ఞాన ప్రపంచాన్ని తయారు చేయాలని పిల్లలు ఆ దిశగా ప్రయత్నం చేయాలని, ఉపాధ్యాయులు విజ్ఞాన ప్రపంచాన్ని సృష్టించాలని కోరారు. మండలంలోని 15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పరీక్ష నిర్వహించడం జరిగింది. మండల స్థాయిలో జిల్లా పరిషత్తు విభాగంలో: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేశవాపూర్, గురుకుల విభాగంలో: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ప్రైవేటు విభాగంలో :శ్రీ మహాత్మా ఉన్నత పాఠశాల జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. గెలుపొందిన విజేతలకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహాత్మా ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కే. రమేష్ ,ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మల్లేశం, ప్రవీణ్ రెడ్డి, అరవింద్ కుమార్, సూర్య ప్రకాష్ ,సంతోష్, పద్మశ్రీ, పున్నమ్మ, విజయ, రమేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, సందీప్ ,రామ్మూర్తి మొదలగు వారు పాల్గొన్నారు.



## కాపు సారాయి తయారుచేసిన.. అమ్మిన కఠిన చర్యలు

### ములుగు ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు

ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 21 (మేజర్ న్యూస్): కాపు సారాయి తయారుచేసిన, అమ్మిన చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ములుగు స్టేషన్ హౌస్ అధికారి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. గురువారం ఉదయం మండలంలోని రాంనగర్ తండాలో పక్కా సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి గుడుంబా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో రామ్ నగర్ తండా గ్రామానికి చెందిన గుగులోత్ స్వరూప, భూక్య శ్రీరామ్, అజ్మీర్ అనిల్, పాల్తియా తార, లావుడియా శ్రీనివాస్ ల నుండి 20 కేజీల బెల్లం, 20 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడంతో పాటు 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. అనంతరం నిందితులను ఆప్కారి శాఖకు అప్పగిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కాపు సారాయి తయారుచేసిన అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం నుండి ఏ విధమైన లబ్ధి పొందే అవకాశం కూడా కోల్పోతారని సూచించారు.



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మైక్ సెట్ బహుకరణ



చెన్నారావుపేట నవంబర్ 21 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ వరంగల్ వారి ఆధ్వర్యంలో గురువారం మైక్ సెట్ బహుకరించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సెక్రటరీ వేణుగోపాల్ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అన్నిరకాల వసతులను వినియోగించుకొని పదవ తరగతిలో 10/ 10 జీపీఏ మార్కులు సాధించాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత రంగాలలో ప్రవేశించి ఇలాంటి ఎన్నో సహాయ కార్యక్రమాలు చేయాలన్నారు. మరొక అతిథి శివ ప్రసాద్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో లేని డిజిటల్ టీవీలు, కంప్యూటర్లు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని ప్రభుత్వం కూడా ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని రోటరీ క్లబ్ లాంటి స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయుటకు ముందు ఉంటుందని అన్నారు. అసిస్టెంట్ గవర్నర్ శ్రీనాథ్, వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామిలు రోటరీ క్లబ్ చేసిన కార్యక్రమాలను వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మానుపాటి పాపమ్మ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని మైక్ సెట్ ను అందజేయడం వల్ల విద్యార్థులు సాంస్కృతిక రంగంలో ముందుంటారని హామీ ఇస్తూ రోటరీ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. పిఆర్ టియు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ చెన్నారావుపేట ప్రభుత్వ పాఠశాలను రోటరీ క్లబ్ వారు దత్తత తీసుకొని ఇంకా ఎక్కువ కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు సహాయం చేయాలన్నారు. చెన్నారావుపేట మండల పిఆర్ టి యు అధ్యక్షులు పూజారి సురేందర్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారు చెన్నారావుపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ లు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాతూరు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు మోతె ఇంద్రసేనారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు కిషోర్, రవి, ఉమాదేవి, రజిని, సైదా కౌసర్, రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ హక్కుల కోసం పోరాడాలి

### ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు

### ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు బోల్లు దేవేందర్ ముదిరాజ్

తాడ్వాయి నవంబర్ 21మేజర్ న్యూస్ సూర్య: ముదిరాజుల హక్కుల కోసం కలిసికట్టుగా పోరాడి హక్కులు సాధించుకోవాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నీ ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం సందర్బంగా ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముదిరాజులు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని హక్కుల కోసం ఉమ్మడిగా కలిసికట్టు పోరాడి హక్కులను సాధించు కోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు పిట్టల సారయ్య,సాదు చక్రపాణి,తాడ్వాయి మండల అధ్యక్షులు రంగరబోయిన జగదీశ్, భయ్యా కుమారస్వామి,రేసు సురేష్ , మట్టుపల్లి రతన్,పిట్టల బుజ్జన్న, పాండవుల సమ్మయ్య, పాండవుల సాయి,మట్టుపల్లి నరేష్ , డ్యాగల కిరణ్ , కళ్ళబోయిన రాజన్న , కళ్ళబోయిన రవి , మల్లబోయిన సతీష్,గొర్రె మహేందర్,పిట్టల సాయి కిరణ్, ఉపేందర్ ,



రవీందర్,గువ్వా సుబ్బారావు ఎలా సదానందం,ఎలా శ్రీను , పిట్టల సాంబయ్య,పిట్టల సురేష్,నీలం రాములు , సంపత్,బర్ల సంపత్ , ముదిరాజ్ మహాసభ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చలించి చేయూతనిచ్చిన ప్రిన్సిపాల్ బిక్షపతి



టేకుమట్ల నవంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన దండ్రే రమేష్ కవిత దంపతుల చిన్న కూతురు మహాలక్ష్మి గత నెల అక్టోబర్ 27 నుండి రైన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ బంజారాహిల్స్ హైదరాబాదులో లివర్ సంబంధిత సమస్యకి చికిత్స పొందుతున్న విషయం అందరికీ విదితమే . కాగా నవంబర్ 2 తేదీన లివర్ ట్రాన్స్ ప్లాంట్ ఆపరేషన్ పూర్తవగా ,చిన్నారి కోలుకోకపోగా మరింత సమస్య జటిలం కావటంతో మరో రెండు సార్లు ఆపరేషన్ చేయడం జరిగింది. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న చిట్యాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి తన పిల్లలు సహాయంతో టీచర్ల ద్వారా మొత్తం 71 వేల రూపాయలను పోగు చేయడం జరిగింది.

ఈ మొత్తం రూపాయలను హైదరాబాద్ బంజారాహిల్స్ రైన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ కు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, నేరుగా అందచేయడం జరిగింది. ఈ విషయమై తండ్రి దండ్రే రమేష్ తమ చిన్నారి మహాలక్ష్మి వైద్యం కొరకు ఇప్పటివరకు 30 లక్షల పైగా ఖర్చు అయిందని, రోజుకో సమస్య తీవ్రతరం అవుతుం దని విలపిస్తుండగా, మీకు తోడుగా చిన్నారికి అండగా మేమున్నామంటూ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి వారికి భరోసా కల్పించి మనోధైర్యాన్ని, అందించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు సంగి రవి, కన్నూరి రమేష్ , కొల్లూరి సదానందం, సుంకరపల్లి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టం సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

### తహసిల్దార్ కు వినతి పత్రం

### పరకాల డివిజన్ అధ్యక్షుడు నేరళ్ల అనిల్ గౌడ్

ఆత్మకూరు నవంబర్ 21,( సూర్య న్యూస్): సమాచార హక్కు రక్షణ చట్టం 2005 పైన అందరికీ అవగాహన కలిగేలా ఆయా ప్రభుత్వకార్యాలయాల్లో ఆర్.టి.ఐ చట్టం పైన సూచిక బోర్డులనుఏర్పాటు చేయాలని సమాచార హక్కు చట్టం పరకాల డివిజన్ అధ్యక్షుడు నేరెళ్ల అనిల్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం ఈ మేరకు ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డికి వినతి పత్రాన్ని ఆర్టిఐ ఆత్మకూర్ మండల అధ్యక్షుడు సుద్దాల అనిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామపంచాయతీలో ఆర్.టి.ఐ చట్టం గురించి సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లయితే చట్టం పైన ప్రజలందరికీ అవగాహన కలుగుతుందన్నారు. చట్టం పైన పూర్తిస్థాయిలో అందరికీ అవగాహన ఉండటం లేదని చట్టాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు సూచిక బోర్డుల ఏర్పాటు అవసరమని ఆయన అన్నారు. భారత రాజ్యాంగ బద్ధమైనటువంటి సమాచార హక్కు చట్టం - 2005 సెక్షన్ 5(1)(2) ప్రకారం మండలంలోని మరియు గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయల యందు సెక్షన్ 4 (4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయలని మరియు కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డుల యందు గల అసంపూర్తి సమంచారాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించాలని మరియు సమాచార హక్కు చట్టం - 2005 సెక్షన్ 4(1)(8) (ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన 17. అంశాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో నర్సంపేట అధ్యక్షుడు చెట్టుపేల్లి విజేందర్ ,నర్సంపేట యూత్ అధ్యక్షుడు అడ్డ సతీష్ ,ఆత్మకూరు మండల అధ్యక్షులు సుద్దాల అనిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంకటి శ్యామ్ సుందర్ , నిరుకుల్ల అధ్యక్షుడు ఆంకటి రాజుకుమార్ పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ తల్లుల స్ఫూర్తితో ఎస్టీ వర్గీకరణకు పోరాటం

### తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య,

### రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్

గోవిందరావుపేట, నవంబర్ 21 (మేజర్ న్యూస్ సూర్య): సమ్మక్క సారలమ్మ తల్లుల స్ఫూర్తితో ఎస్టీ వర్గీకరణ కోసం పోరాటాలకు సిద్ధం కావాలని తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య అన్నారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశం పసర గ్రామంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గడిచిన రెండు సంవత్సరాల కాలంలో జరిగిన కార్యక్రమాల చేసిన పనుల వివరాలను తెలియజేశారు. డిసెంబర్ 22,23 తేదిలలో ములుగు జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహా సభలు నిర్వహించడం జరుగుతుంది అని తెలియజేశారు.వరంగల్, భూపాలపల్లి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కమిటీ లను ఈలోగా పూర్తి చేయాలని కోరారు. ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ నీ రద్దు చేయడం







జరిగిందని, నూతన కమిటీ ఏర్పాటు చేసే వరకు కన్వీనర్ గా శిడం జంగు దేవ్ కో కన్వీనర్ గా యాప అశోక్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ ఎస్టీ లలో వర్గీకరణ కోసం కమీషన్ వేసే వరకు ఆదివాసీలు సమ్మక్క సారక్క స్ఫూర్తి తో పోరాటం కొనసాగించాలన్నారు. జిల్లా, మండల కమిటీ లు రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం పని చేయాలని, రాబోయే మహా సభలు విజయవంతం చేయడానికి అధిక సంఖ్య లో ఆదివాసీలను సమీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కో కన్వీనర్ పోడెం రత్నం, రాష్ట్ర ఉపాధ్యక్షులు కబ్బాక శ్రావణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడీ వేంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు వట్టం కన్నయ్య, కోశాధికారి పూనెం బాలకృష్ణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చింత కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు వర్ష శ్రీనివాస్, పునెం శ్రీను, ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వట్టం జనార్ధన్, చందా మహేష్, భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్ష కార్యదర్శులు దుర్గారపు వీరభద్రం, చింత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి మండలంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు



ఇనుగుర్తి, నవంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య): ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా గురువారం ఇనుగుర్తి మండల కేంద్రంలో బేటి చెరువు వద్ద ముదిరాజుల సంఘం ఆధ్వర్యంలో సంఘం ప్రధాన కార్యదర్శి సొప్పరి శ్రీను ముదిరాజుల జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని చిన్న నాగారం గ్రామంలో మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా గ్రామంలోని సమీప చెరువులో మరియు మర్రికుంట చెరువులో రెండు చెరువులకు కలిపి 64 వేల చేప పిల్లలను నీటిలోకి వదిలారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మల్లం యాకయ్య,సంఘం సభ్యులు గుండ్రపల్లి దేవేందర్,గుండ్రపల్లి శ్రీను,చిన్ననాగారం గ్రామ మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు శీలం శ్రీను,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి భైరు శ్రీనివాస్ గౌడ్,సీనియర్ నాయకులు కొయ్యడి యాకాంతం,గుండ్ల నర్సయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## బి.సీ కమిషన్ చైర్మన్ ను కలిసిన షేక్ అంకుశ్ రహీమ్



తొర్రూరు నవంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు డివిజన్ కేంద్రం దూదేకుల సంగం నాయకులుహన్మ కొండ బిసిమిషన్ చైర్మన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి దూదేకుల నూరు బాషా సంఘంలో సమస్యల గురించి కలిసి తమ కులానికి దూదేకుల నూరు బాషా బీసీ బీ నుండి బిసి ఇ కి చేర్చాలని, దూదేకుల నూర్ భాషా లను రాజకీయంగా గాని ప్రభుత్వం నుండి వచ్చినటువంటి సంక్షేమ పథకాలు మా వర్గానికి చెందకుండా ముస్లిం మైనార్టీ అంటూ దూదేకుల కులం నుండి మరియు మైనార్టీలు మైనార్టీ సంఘం నుండి సంక్షేమ పథకాల రెండు వైపులా ఇబ్బందికరంగా ఉండటం జరుగుతున్నది, కావున బిసి బి నుండి బీసీఈ లో చేరుస్తూ, ముస్లిం మైనార్టీ చెందిన 5 శాతం రాజకీయ రిజర్వేషన్ ను దుదేకుల కులానికి కలిపిస్తూ, ప్రభుత్వ ఉద్యోగాలో 5 శాతము ప్రత్యేక రిజర్వేషన్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో వక్స్ బోర్డ్ భూములు, ఖబరస్థానులు, మరియు మసీదులు, అక్రమాలకు గురవుతున్నాయి కావున వాటిని కాపాడవలసిందిగా ప్రభుత్వానికి, బీసీ కమిషనర్ గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. తొర్రూర్ డివిజన్ మైనార్టీ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు షేక్. అంకూస్,డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎండి రహీం. కోశాధికారి షేక్ జహీర్ పాషా, సీనియర్ నాయకులు షేక్ మైభాష పాల్గొనడం జరిగింది

# రైతు వ్యతిరేఖ విధానాలను వ్యతిరేకించండి




### కార్మికులు పట్ల మోడీ ప్రభుత్వం మొండి వైఖరి సరికాదు
### మూడేళ్లు అయినా నల్ల చట్టాలను ఎందుకు సవరించలేదు
### నవంబర్ 26న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ధర్నా జయప్రదం చేయండి-వామపక్ష నేతలు

బయ్యారం నవంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ జాతీయ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా నవంబర్ 23న బయ్యారం మండల కేంద్రంలో, నవంబర్ 26న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ వామపక్ష రైతు - కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. స్థానిక వేజెళ్ళ సైదులు రావు భవన్ లో సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సారిక శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర కోశాధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మంద రాజయ్య, మండల అధ్యక్షులు రామగిరి బిక్షం, జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యంజిల్లా అధ్యక్షులు ఎస్.కె మదార్ లు పాల్గొని మాట్లాడుతూ..... బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు నల్ల చట్టాలను రద్దు చేస్తామని, పంటకు ఎంఎస్పి చట్టం చేస్తామని పార్లమెంటులో ప్రకటించి మూడు సంవత్సరాలు పూర్తయిన ఇప్పటికీ రద్దు చేయకుండా రైతులను మోసం చేస్తుందని, ఈ చట్టాలు రైతులకు ఉరితాళ్లు గా మారతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షాత్తు పార్లమెంటులో రద్దు చేస్తామని ప్రకటించి రద్దు చేయకపోవడం దుర్మార్గమని, రైతులను మోసం చేయడమేనని వారు విమర్శించారు.

44 లేబర్ చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు చేసిందని, ఈ కార్మిక చట్టాల సవరణ పెట్టుబడిదారులకు, పరిశ్రమల యజమానులకు ఉపయోగపడేదే తప్ప కార్మికులకు ఒరిగేది ఏమీ లేదని, ఇది కార్మికులకు చాలా నష్టదాయకమని వారు అన్నారు. తక్షణమే నాలుగు కోడ్ లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈనెల 23వ తేదీన మండల కేంద్రంలో, 26వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ధర్నా కార్యక్రమంలో రైతులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నంబూరి మధు, %ూ×ఖమీూ% జిల్లా నాయకులు యాకన్న, తోకల వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బందెల కళింగ రెడ్డి, %×ఖీుఖ% నాయకులు నేతకాని రాకేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



### - తొర్రూరు లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజేందర్ రెడ్డి
### సబ్ఇన్స్పెక్టర్ జి.ఉపేందర్

తొర్రూరు నవంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య)విద్యార్థి దశ నుండే పిల్లలు శాస్త్రీయంగా ఆలోచిస్తూ తార్కిక మరియు వివేచన జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రముఖ వైద్యులు, లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజేందర్ రెడ్డి,తొర్రూరు ఎస్ఐ ఉపేందర్ లు అన్నారు. జనవిజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను గురువారం పట్టణ కేంద్రంలోని హైస్కూల్ లో నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల నుండి 19 టీంలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జెవివి మండల అధ్యక్షులు తాళ్ల పెల్లి రమేష్ గౌడ్ అధ్యక్షతన జిల్లా ఉపాధ్యక్షులు రాయి పెల్లి యాకయ్య సమన్వయంతో నిర్వహించారు. అనంతరం విజేతులకు బహుమతులు మెమొంటో మరియు ప్రశంస పత్రాలు విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని, ప్రతి ఒక్కరు కూడా చెకుముకి రాయి లాగా తారాజువ్వలను వెదజల్లుతూ చీకటిని తొలగించుకుని అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానం వైపు అడుగులు వేయాలని అందుకు అక్షరమే సరైన ఆయుధమని అన్నారు. ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య మాట్లాడుతూ సైన్స్ లేనిది ఈ సమాజం లేదని విద్యార్థి మీ దశ నుండే వివేచన వివక్షనన్ను పెంపొందించుకోవాలని కోరారు. ప్రభుత్వ విభాగంలో తెలుగు మీడియంలో ప్రథమ స్థానంలో కేజీబీవీ, ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానంలో జడ్పిహెచ్ఎస్ కంఠాయపాలెం, ద్వితీయ స్థానంలో జడ్పిహెచ్ఎస్ తొర్రూరు, రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ స్థానంలో టీఎస్ ఎంఎస్ మోడల్ స్కూల్ గుర్తురు, ద్వితీయ స్థానంలో సోషల్ వెల్ఫేర్,ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానంలో వికాస్ హై స్కూల్, ద్వితీయ స్థానంలో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ఇందులో ప్రథమ స్థానంలో గెలుపొందిన టీమ్ లు ఈనెల 28న జిల్లా స్థాయి మహబూబాబాద్ లో జరిగే చెకుముకి పోటీలలో పాల్గొనున్నట్లు పాల్గొంటారని తెలిపారు. మెమొంటోలను జెవివి మాజీ మండల అధ్యక్షులు కీ.శే కొల్లవజుల చంద్ర శేఖర్ జ్ఞాపకార్థం వారి తండ్రి రాధాకృష్ణమూర్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లు లక్ష్మీనారాయణ, శనిగరం వీరస్వామి,జెవివి జిల్లా ఉపాధ్యక్షులు కొండం వసుందర్ , చెకుముకి కన్వీనర్ పులి ముత్తిలింగం, కోశాధికారి ఎద్దు వెంకన్న, బాధ్యులు జ్యోతి, రేణుకా దేవి, లింగమూర్తి, బ్రహ్మానందరెడ్డి, కొండం జనార్ధన్,ప్రేమలత, చంద్రమౌళి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికే చెకిముకి పరీక్షలు



మహబూబాబాద్,నవంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ స్థానిక ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సంబరాలను మండల అధ్యక్షులు బండి నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ పోటీలలో అన్ని విభాగాలలో కలిపి 33 టీమ్స్ పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి, యస్ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి చెకిముకి పరీక్షలు ఉపయోగపడతాయని, ఈ అవకాశం కల్పించిన జనవిజ్ఞాన వేదిక అభినందనీయులని అన్నారు. మల్యాల సైంటిస్ట్ ప్రశాంత్ గౌరవ అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తాను 15 సంవత్సరాల క్రితం విద్యార్థిగా ఉన్నప్పుడు చెకుముకి సంబరాలలో పాల్గొని విజేతగా నిలిచిన అనుభవము,ఎన్ఐటి వరంగల్లో చెకుముకి సంబరాలలో పాల్గొని అనుభవము ఒకసారి గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు నిజజీవితంలో ఆర్టకల్చర్ విభాగంలో సైంటిస్ట్ గా ఉండి, ఇప్పుడు అదే చెకిముకి సంబరాలకు ముఖ్య అతిథిగా రావడం చాలా ఆనందదాయకమని తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. నాటి నుండి 36 సంవత్సరాలుగా జనవిజ్ఞాన వేదిక చెకి సంబరాలను నిర్వహిస్తూ అంచలంచలుగా అభివృద్ధి చెందుతూ గ్రామస్థాయి వరకు కూడా తీసుకెళ్లడంలో విజయవంతమైందని, ఇలాంటి అవకాశం ఉన్న మీరు అభివృద్ధి చెందడానికి అవకాశాలుగా ఉపయోగించుకోవాలని విద్యార్థులకు ప్రబోధించారు. ఆ తర్వాత నాలుగు విభాగాలలో మొదటి స్థానంలో నిలిచిన పాఠశాలలను ఈ నెల 28న జరిగే జిల్లా చెకుముకి సైన్స్ సంబురాలకు ఎంపిక చేయడమైనది. ఆ నాలుగు విభాగాలలో ఎంపికైన పాఠశాలల వివరాలు ప్రభుత్వ ఇంగ్లిషు మీడియం విభాగంలో 1.జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, కంబాలపల్లి 2వ విభాగం,ప్రభుత్వ పాఠశాల తెలుగు మీడియంలో గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, ముత్యాలమ్మ గూడెం , 3వ విభాగం ప్రైవేటు పాఠశాలల ఇంగ్లీష్ మీడియంలో మహర్షి విద్యాలయ మహబూబాబాద్ 4వ విభాగము, గురుకుల పాఠశాలలలో మహాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ పాఠశాల ఎంపిక కావడం అయినది. ఇంకా ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా వేదిక పాఠశాల ఎఫ్ ఎ సి హెచ్ఎం వీరన్న హాజరయ్యారై విజేతలకు బహుమతులను, సర్టిఫికెట్స్ ను అందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాధారపు సునీత, మండల చెక్కుముఖి కన్వీనర్ చంద్రశేఖర్, కోశాధికారి వీరభద్రం, మండల సమతా కన్వీనర్ ఏ భాగ్యమ్మ, జిల్లా బాధ్యులు అధ్యక్ష, కార్యదర్శులు సాహితి శ్రీనివాస్ చొప్పరి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సునీత మరియు రాష్ట్ర బాధ్యులు తడకమల్ల బ్రహ్మం, ఎర్రం రెడ్డి ఉమాదేవి, గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల అధ్యాపకులు హరికిషన్, గైడ్ టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చెకుముఖీ పోటీలు



డోర్నకల్ నవంబర్ 21: మేజర్ న్యూస్ (సూర్య)జన విజ్ఞాన వేదిక (జెవివి) సైన్స్ ఫెస్టివల్ లో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలల్లో 8,9,10వ తరుగతి చదువుతున్న విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. స్థానిక జెడ్పీ పాఠశాలల్లో జరిగిన ఈ పరీక్ష పోటీలను మండల విద్యాశాఖధికారి లక్ష్మ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అప్పరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడానికి చెక్కుముఖి పరిక్ష పోటీలు దోహదపడతాయన్నారు. జెవివి మండలాధ్యక్షులు కొవిల రాజేశ్వర్, కన్వీనర్ మంజులత,వసంత పర్యవేక్షణలో పోటీలు నిర్వహించారుపరిక్ష పోటీలకు అగ్నస్ పాఠశాల హెచ్.యం హెలెన రాణి, కృష్ణ భాను టీచర్లు సాహెబ్అలీ,హమీద్,దమయంతి,శ్రీనివాస్,బిచ్చ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసం కోల్పోయిన ధర్నాలు ఎవరికోసం శంతన్ రామరాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బీసీ రాష్ట్ర నాయకులు



మహబూబాబాద్ టౌన్,నవంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజల విశ్వాసాలు కోల్పోయిన ధర్నాలు ఎవరికోసం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బీసీ నేత శంతన్ రామరాజు ఒక ప్రకటనలో బిఆర్ఎస్ పార్టీని ప్రశ్నించారు. లగుచర్ల మంటను మానుకోటకు విస్తరించాలన్న మీ ప్రయత్నాన్ని చైతన్యవంతులైన ఇక్కడి ప్రజలు తిప్పికొట్టారన్నారు. పదేళ్ల మీ పాలనలో ప్రశ్నించిన వారిని బెదిరించి, జైల్లో పెట్టిన మీరు ధర్నాలు రాస్తారోకోలు అంటూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చెయ్యడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మీలో ప్రజలపట్ల చిత్తశుద్ధి నశించి గతంలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకొనేందుకే ధర్నా కార్యక్రమం అని ఎద్దేవా చేశారు. మానుకోట అభివృద్ధిపై ప్రశ్నించిన నాలాంటి ఉద్యమకారులను అరెస్ట్ చేయించి పోలీస్ స్టేషన్లో బందించిన మీరు ప్రజల సంక్షేమం కోసం మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మానుకోట రాళ్ల దాడిలో ఉద్యమకారులపై తూటాల వర్షం కురిపించి రక్తపు ముగ్గులు పోయించింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీ పదేళ్ల పాలనలో మానుకోట గిరిజనుల మీద జరిగినన్ని దాడులు దౌర్జన్యాలు ఈదేశంలో కూడా ఎక్కడా జరగ లేదన్నారు. పోలీసు వ్యవస్థతో పాటు అన్ని వ్యవస్థలను సొంత జాగీరుగా భావించిన గొప్ప ప్రభుత్వం మీదే అని అన్నారు. ప్రజా విశ్వాసం కోల్పోయిన మీరు కోర్టు అనుమతితో ఎన్ని ధర్నాలు చేసినా దండగే అని అన్నారు.

# చట్టసభల్లో ముదిరాజులకు ప్రాధాన్యత ఇవ్వాలి



**- బీసీ గణన వివరాలు బయటపెట్టాలి**

**- ముదిరాజ్ లను బీసీ డి నుంచి ఏలోకి మార్చాలి**

**- ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో పదేళ్లలో విశేష అభ్యున్నతి**

**- తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బయ్యు ఉపేందర్**

మరిపెడ,నవంబర్ 21,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్రంలోని బీసీ జనాభాలో ముదిరాజులు అత్యధికంగా 13శాతం ఉన్నారని, అటువంటి ముదిరాజులకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బయ్యు ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం ప్రపంచ మత్స్యకార దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మరిపెడ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానకి ఆయన హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన పదేళ్లలో శాసనమండలి చైర్మెన్,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాశ్ ఆధ్వర్యంలో ప్రభుత్వాల నుంచి మత్స్యకార్మికులకు సుమారు 1000కోట్ల వరకు లబ్ధి చేకూరిందని,గ్రామాల్లోని సొసైటీల్లో సభ్యులకు మోపెడ్లు,ట్రాలీలు,ఉచిత చేప పిల్లలు అందేలా ముదిరాజ్ మహాసభ కృషి చేసిందన్నారు.అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ మత్స్యకారులకు చెరువుల్లో ఉచిత చేప పిల్లల పంపిణీ కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ గణన అనంతరం ముదిరాజులకు ప్రాధాన్యత కల్పించాలని,బీసీ గణన వివరాలు బయటపెట్టాలన్నారు.అదే విధంగా ఎన్నో ఏళ్లుగా ఆర్థికంగా వెనుకబడి ఉన్న ముదిరాజులకు బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చాలని డిమాండ్ చేశారు.గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హాయాంలో జీవో ఇచ్చినా, మిగత కారణాలతో అది నిలిచిపోందన్నారు.తిరిగి ఇప్పుడు చేస్తున్న కులగణన అనంతరం బీసీ కమిషన్ ద్వారా సమాచారాన్ని సేకరించి,ముదిరాజుల స్థితి గతులను పరిశీలించి బీసీ ఏలోకి మార్చాలని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ముదిరాజులు అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మరిపెడ 12వార్డు కౌన్సిలర్ బయ్య బిక్షం,సొసైటీ డైరెక్టర్లు సూరబోయిన మల్లయ్య, కొండ ఉప్పలయ్య, చిదుముల వెంకన్న,కర్నె ఉప్పలయ్య,కొండ చిన్న ఉప్పలయ్య,సుంకరి రవి, సుంకరి శ్రీను, తమ్మనబోయిన లక్ష్మయ్య, సొసైటీ సభ్యులు బయ్య పెద్ద బిక్షం,సుంకరి ఉప్పలయ్య, బొజ్జ నర్సింహా,వెంకన్న, రమేష్,సుంకరి అశోక్, యాకుబ్,కర్ణాకర్,నక్కా మల్లేష్,బిక్షం,మహేష్, లింగయ్య,శ్రీను,మల్లయ్య, యల్లయ్య,సుంకరి కార్తిక్, వెంకటేష్,మత్స్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మిక సంఘం సదస్సుకు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌కు ఆహ్వానం



దేవరుప్పుల నవంబర్ 21 (మేజర్ న్యూస్ సూర్య):నవంబర్ 30న జనగామ జిల్లా కేంద్రంలో కేజీకేఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మిక సంఘం పదేండ్ల ప్రయాణం పేరుతో నిర్వహిస్తున్న జిల్లా సదస్సుకు గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ను హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా సదస్సుకు రావాలని ఆహ్వాన పత్రికను అంజేసిన కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్దే వెంకటమల్లయ్య గౌడ్. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ వారి ఆహ్వానం మేరకు పాల్గొంటానని తెలిపారు. ఈ సభకు జిల్లా నలుమూలల నుంచి గౌడ కులస్థులు, గీత కార్మికులు, శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సిపతి చేరాలు పార్థివ దేహాన్ని సందర్శించిన కొండా మురళీధర్ రావు

### పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి ఆర్థిక సహాయం అందజేసిన కొండా



పరకాల రూరల్ నవంబర్ 21 మేజర్ న్యూస్: పరకాల మండలం కామారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సీపతి చేరాలు బుధవారం సాయంత్రం మృతిచెందడం జరిగింది. గురువారం సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు చేరాలు స్వగ్రామానికి చేరుకొని వారి పార్థివదేహాన్ని సందర్శించి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యుల ను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని నింపి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. కౌన్సిలర్ పంచగిరి జయమ్మ .సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూజారి సాంబయ్య గౌడ్ .బొచ్చు భాస్కర్. పార్థివ దేహాన్ని సందర్శించారు.

## గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా పెద్ది ఆంజనేయులు




పరకాల రూరల్ నవంబర్ 21 మేజర్ న్యూస్: హన్మకొండ జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఉపాధ్యక్షులుగా పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గురువారం వరంగల్ ఉమ్మడి జిల్లా భవనంలో ఎన్నికల అధికారి మరియు రాష్ట్ర కోశాధికారి ఉపెందర్ రెడ్డి నిర్వహించిన ఎన్నికలలో పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా రాష్ట్ర సంఘం బాద్యుల దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. నాకు ఉపాధ్యక్ష పదవి రావడానికి సహకరించిన ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు కి రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు కి ధన్యవాదాలు తెలిపారు.

# ఐక్యంగా ఉండి మత్స్యకారుల హక్కులను సాధించాలి



**- చెరువుల,వాగులపై మత్స్యకారులకు హక్కులు ఇవ్వాలి**

**- మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు బత్తం లక్ష్మణ్**

మరిపెడ,నవంబర్ 21,మేజర్ న్యూస్(సూర్య):ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవ సందర్భంగా ఎల్లంపేట గ్రామంలో మచ్చ పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు బత్తెం లక్ష్మణ్ మత్స్యకారుల మత్స్య కార్మిక సంఘం ముదిరాజ్ సంఘం జెండాని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యంగా ఉండి మత్స్యకారుల హక్కులను సాధించుకోవాలని అక్కులు సాధించుకునే విషయంలో మత్స్యకారులు అందరూ రాజకీయాలకతీతంగా హక్కులు సాధించుకునే విషయంలో అందరూ ముందుండాలని వారు పిలుపునిచ్చారు. మత్స్యకారులను ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తూ మత్స్య కారుల అభివృద్ధి కోసం కార్యక్రమాలు తీసుకొని సంక్షేమ పథకాల ద్వారా మత్స్యకారుల్ని ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. అదే రకంగా చెరువులపై కుంటలు వాగులపై మత్స్యకారులకు ప్రత్యేకమైన హక్కులు ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు.చేప పిల్లల సీడీకు బదులు నేరుగా సొసైటీలకు డబ్బులు ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు.అదే కాకుండా మత్స్యకారులకు వ్యక్తిగత రుణాలు ఇల్లు పెన్షన్ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ కార్యదర్శి గుడిష దేవేందర్,ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకన్న,నాగయ్య బొద్దు ఆంజనేయులు,బొద్దు చెన్నయ్య,వెంకన్న దుండిరన్న గుడిసె శీను,బత్యం సైదులు, అశోకు,పులిగుజ్జ వెంకన్న, బత్యం అశోకు తదితరులు పాల్గొన్నారు

# పలు బాధిత కుటుంబాలకు పరామర్శ






పరకాల రూరల్ నవంబర్ 21 మేజర్ న్యూస్: పరకాల మండలంలోని కామారెడ్డి పల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ,సిపతి చేరాలు, అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి పార్థివ దేహాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ.పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి.కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు చేరాలు కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపి వారి అంతిమయాత్రలో పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో కీ,,శే,, దుబాసి మెట్టయ్య బుధవారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించి వారి అంత్యక్రియలో పాల్గొన్నారు, ఇటీవల చనిపోయిన మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో రిటైర్డ్ మున్సిపల్ సిబ్బంది కీ,,శే,, ఒంటేరు లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట, మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు చిన్న సారయ్య, ఏకు రాజు, మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, మాజీ ఎంపిటిసి కొత్తపెల్లి రవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, సీనియర్ నాయకులు గూడెల్లి సదానందం, బొచ్చు మోహన్, యూత్ నాయకులు మచ్చ సుమన్, నాయకులు మునుగంటి విష్ణు, సోషల్ మీడియా ఇన్చార్జి రెండో వార్డ్ బొచ్చు జెమిని, మంద వెంకటేష్, చెరుపల్లి అరుణ్, మంద శ్యామ్, పాల్గొన్నారు..

## తాటిపల్లి మహేష్ సతీమణి మౌనికను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి





దేవరుప్పుల నవంబర్ 21 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్ సతీమణి మౌనిక హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో మోకాలి శస్త్ర చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యాన్ని చెప్పి వారికి మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# రైతులను రాజులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యం







**ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యం అమ్ముకోవాలి**

**ప్రభుత్వం అందించే 500 రూ" బోనస్ పొందాలి**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి**

పరకాల రూరల్ నవంబర్ 21 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రాజులను చేయాలని లక్ష్యంతో ప్రజా పాలన కొనసాగిస్తుందని రైతుల ముఖంలో చిరునవ్వే చూడాలని లక్ష్యంతో రైతు పండించిన వరి ధాన్యం కొనుగోలు చేస్తూ క్వింటాల్కు 500 రూ" బోనస్ అందజేస్తున్నదని ఆరుకాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని అన్నదాతలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దు అని పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. గురువారం నడికుడ మండలం ముస్త్యాలపల్లి చౌటుపర్తి.రాయపర్తి.గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి.వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ ఏపీఎం రమాదేవి హాజరై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని తాలు లేకుండా తేమశాతం చూసుకుని తీసుకురావాలని అన్నదాతలకు కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు నిర్వాహకులు సహకరించాలని అన్నారు. అన్నదాతలు పండించిన ప్రతి వరి ధాన్యం గింజ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నదాతలు ఎలాంటి అధైర్యం పడవద్దు అని దళారులను నమ్మి మోసపోవద్దు అని తెలిపారు. అనంతరం ఐకెపి అధికారులు మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ మరియు మండల పార్టీ అధ్యక్షులను శాలువా ల తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మొహమ్మద్ రంజాన్. కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మలహాల రావు. బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని. ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి. సమన్వయ కమిటీ సభ్యులు పెద్ద బోయిన రవీందర్ యాదవ్. పర్వ%శ%.మల్లారెడ్డి. మూడు గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పంచాయతీ కార్యదర్శి కరుణ. సీసీలు కుమారస్వామి.రాజు.ముస్త్యాలపల్లి గ్రామం మారుతి గ్రామైక్య సంఘం కమిటీ సభ్యులు. బొల్ల విమల.కోడెపాక అరుణ. బొల్ల అనిత.బందెల నిర్మల. చౌటుపర్తి గ్రామం జై హనుమాన్ గ్రామక్య సంఘం కమిటీ సభ్యులు నిమ్మకాయల తిరుమల. రేణుక రమ. గోరి. రాయపర్తి దుర్గ భవాని గ్రామైక్య సంఘం కమిటీ సభ్యులు లక్ష్మీ .కావ్య.రాధ. రైతులు హమాలీలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యూత్ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చేప పిల్లలను పంపిణీ చేసిన జిల్లా మత్స్యశాఖ అధికారి వీరన్న



నెల్లికుదురు నవంబర్ 21 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసే చేప పిల్లలను ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది మత్స్యకారుల అభివృద్ధికిచేప పిల్లలను పంపిణీ చేస్తూ సహకారం అందిస్తుందని జిల్లా మత్స్యశాఖ అధికారి వి వీరన్న అన్నారు. గురువారం మండలంలోని 11గ్రామాలలోమత్స్య పారిశ్రామిక సహకారసంఘాలకు సంబంధించిన 30 చెరువులో కుంటలలోజిల్లా మత్స్యశాఖ అధికారి వీరన్న516000ల చేప పిల్లలనుపంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లలను పొదుపు చేసుకుని వాటి ద్వారామత్స్యకారులు అభివృద్ధి చెందాలని,మత్స్యకారుల అభివృద్ధికి మా వంతు సహకారం ఎల్లప్పుడూఉంటుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మోప రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్, డిఎఫ్ సి ఎస్ చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్,సీనియర్ సహాయకులు యాకుబ్ అలీ,మత్స్యశాఖ అధికారులు వద్ది శ్రీపతి,విష్ణు,సురేష్, పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న,ముదిరాజు మహాసభల మండల అధ్యక్షులు కుక్కల ఐలయ్య,మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షులు కోలసోమన్న,సొసైటీ డైరెక్టర్ మైస వెంకన్న,తోట నర్సయ్య,నారబోయినమల్లయ్య,దుస్సయాకన్న పాల్గొన్నారు.

# నిర్బంధంతో ప్రజాపాలన కొనసాగిస్తారా

**ప్రజల కోసం నిత్యం ప్రశ్నిస్తూనే ఉంటాం**

**బిఆర్ఎస్ అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్**



కొత్తగూడ నవంబర్ 21 (మేజర్ న్యూస్ (సూర్య)ప్రజాపాలన కొనసాగిస్తామని వారెంటి లేని గ్యారెంటీ లతో తెలంగాణ ప్రజానీకానికి మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం లోనే తన దూరలోచన విధానాన్ని ప్రదర్శించిందని బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్ అన్నారు. ప్రధాన ప్రతిపక్షం హోదాలో వున్నా పార్టీ ప్రజల కోసం శాంతియుతంగా మహబూబాబాద్ లో కార్యక్రమం నిర్వస్తామని ప్రకటించగానే. అనుమతి నిరకరించి జిల్లా కేంద్రం లో 144 సెక్షన్ విధించి పోలీస్ లతో భారీ లాంగ్ మార్చ్ లు దేనికి సంకేతం అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ పైన కక్ష్య లతో ఆంక్షలు విధిస్తుంటే ప్రజలు మీ రాక్షస పాలన ను గమనిస్తున్నారని అన్నారు. రేవంత్ ప్రభుత్వానికి హై కోర్టు చురకలు బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమం ను కుట్రలు పన్ని ఆంక్షలు విధించిన రేవంత్ ప్రభుత్వం ను హై కోర్టు చురకలు అంటించిందని అన్నారు. శాంతియుతంగా కార్యక్రమం చేసుకోవచ్చని ఉన్నత న్యాయస్థానం అనుమతి ఇవ్వడం తో రేవంత్ కుట్రలు కల్లోలం అయ్యాయని ఏద్దేవా చేశారు. ఈ నెల 25 న వేలాది మంది హాజరై కార్యక్రమం ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# టీఎస్ యుటి ఎఫ్ కొత్తగూడ మండల కమిటీ ఎన్నిక.




నవంబర్ 21 (మేజర్ న్యూస్ (సూర్య ) కొత్త గూడ మండలంలోని ఏ హెచ్ ఎస్ బాలుర పాఠశాలలోగురు వారం రోజున టీఎస్ యుటిఎఫ్ కొత్తగూడ మండల శాఖను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్నికల పరిశీలకులుగా మల్లం వీరస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎన్నికలలో అధ్యక్షులు,పూనెం రామచందర్, ప్రధాన కార్యదర్శి,బోడ.మంగిలాల్ ఉపాధ్యక్షులు, వజ్జ శ్రీరాములు, ఇర్ప.జయసుధ కోశాధికారి,డి మోహన్ లాల్, కార్యదర్శులు, పి. శ్రీలత, ఈ నారాయణ, కె. రాధిక కె.సుకన్య, వి సుభాష్ ఆడిట్,కమిటీతుర్స.శ్రీరాములు అడ్వైజర్ కమిటీ పి కొమురయ్య, జె శివకృష్ణ, యాకాంతం వి.సాయిలులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మల్లం వీరస్వామి అన్నారు అనంతరంజిల్లా కార్యదర్శి మల్లం వీరస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సంఘం టిఎస్ యుటిఎఫ్ అని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్ యుటిఎఫ్ నుండి బరిలో దిగుతున్న నర్సిరెడ్డి ని మరోసారి గెలిపించాలని ఆయన అన్నారు.

## అనారోగ్యంతో నర్సాపూర్ - 2 అంగన్వాడీ ఆయా మృతి

**- సంతాపం తెలిపి మట్టి ఖర్చులు అందించిన డిడబ్ల్యుఓ శీరీష**

**- నివాళులర్పించిన అంగన్వాడీ యూనియన్ జిల్లా అద్యక్షురాలు ఎనగందుల సునీత**



వెంకటాపూర్(రామప్ప) నవంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: ఐసిడిఎస్ ములుగు ప్రాజెక్ట్ పరిధి నర్సాపూర్ సెక్టార్ లోని నర్సాపూర్ -2వ అంగన్ వాడీ కేంద్రంలో సహాయకురాలుగా (ఆయా)విధులు నిర్వహిస్తున్న శంకరమ్మ గురువారం అనారోగ్య కారణంగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఐసిడిఎస్ ములుగు జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష నర్సాపూర్ గ్రామానికి వెళ్లి మృతురాలి శంకరమ్మ మృతదేహానికి నివాళు లర్పించి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి(మట్టి) ఖర్చుల నిమిత్తం రూ.10 వేల రూపాయలను మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ తరపున వారికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ శిరీషతోపాటు సూపర్ వైజర్ కావ్య,అంగన్వాడీ టీచర్స్ - హెల్పర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అద్యక్షురాలు ఎనగందుల సునీత,అంగన్ వాడీ టీచర్లుశోభ,వసంత,పాల్గొని సంతాపం తెలియ జేయడం జరిగింది.

## మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రథమ స్థానంలో మొట్లపల్లి విద్యార్థులు



మొగుళ్లపల్లి నవంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య )మొట్లపల్లి పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు-2024 టాలెంట్ పరీక్షకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి తెలిపారు. మొగుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో 8వ,9వ, మరియు10వ తరగతులకు నిర్వహించిన మండల స్థాయి చేకుముకి సైన్స్ సంబరాల టాలెంట్ పరీక్షలో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో మొట్లపల్లి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న వినయ్, స్టేయిన్స్ దినకరన్,సిద్ధు, ఎంపిక అయ్యారని వీరు జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.పాఠశాలలోని విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగాల కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులు ప్రథమ స్థానంలో రాణించడం అభినందనీయమని ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడానికి శాయ శక్తుల కృషి చేయాలని తెలిపారు అదేవిధంగా వీరికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు,అనంతరం ఎంపికైన విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ కరుణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, అభినందించారు.ఈ కార్యక్రమంలో నర్సింహ స్వామి,సంపత్ కుమార్,వీరయ్య,ఉమారాణి, గ్లోరీ రాణి,కె రవీందర్,ఎన్ రవీందర్,శోభారాణి శకుంతల,కవిత, వసంత ,అనిల్ కుమార్,సందీప్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పండుగ సాయన్న స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడుదాం







కమలాపూర్ నవంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో నవంబర్ 21 ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ కులస్తులందరూ జై ముదిరాజ్ జై జై ముదిరాజ్, పండగ సాయన్న అమర్ రహే అను నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ తీశారు. ముదిరాజ్ మహిళలు కోలాటం ఆడుతూ నృత్యం చేస్తూ ఆడి పాడి ఉత్సాహంగా ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక పండుగలాగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ముదిరాజ్ సంఘ భవనం వద్ద ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని రవీందర్ జెండా ఆవిష్కరించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ లలో అత్యధిక జనాభా కలిగిన కులం ముదిరాజ్ కులం అని, కానీ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, సాంస్కృతిక, క్రీడా తదితర రంగాలలో నేటికీ ముదిరాజులకు తగిన ప్రాధాన్యం లభించట్లేదని ముదిరాజులకు అవకాశం కల్పిస్తే ఎక్కడ తమను అధిగమించి రాజ్యాధికారం చేజిక్కించుకుంటారేమో అన్న భయంతో పాలకులు ముదిరాజ్ కులం పై వివక్ష చూపి వారిని ఎదిగనివ్వకుండా కుట్రలు పన్నుతున్నారని, అలాంటి కుట్రలు అన్నిటిని చేదించాలంటే ముదిరాజులంతా ఐకమత్యంగా ఉండి మన హక్కుల కోసం పోరాటం చేయాలని తెలిపారు.
తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 60 లక్షల పైచిలుకు జనాభా ఉన్న ముదిరాజ్ కులస్తులకు రాజకీయంగా అవకాశాలు కల్పించక వారిని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుని పాలకులంతా దగా చేస్తున్నారని, బీసీ రిజర్వేషన్ ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలలో కూడా జనాభాపరంగా మొదటి స్థానంలో ఉన్నా, సీటు మాత్రం తమకు కేటాయించకుండా, మంత్రి పదవుల్లో కూడా తమ కులానికి ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వకుండా తమను, తమ కులాన్ని అణిచివేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.ఈ పాలకుల మోసాలను, కుట్రలను తిప్పి కొట్టాలంటే ఒక్కటే మార్గం అని అది ముదిరాజులంతా ఐక్యమవ్వటం అని పేర్కొంటూ, ఒకసారి చరిత్ర తిరగేసి చూస్తే పండుగ సాయన్న అనే పోరాటయోధుడు ముదిరాజుల కోసం వారికి సామాజిక, రాజకీయ, విద్యా, ఉపాధి తదితర రంగాలలో తగిన ప్రాధాన్యత కల్పించాలని మన హక్కుల కోసం పోరాడాడని అందు కారణంగానే ముదిరాజులందరూ ఏకమయితే రాజకీయంగా తమకు మనుగడ ఉండదు అనే అక్కసుతో ఆనాటి పాలకులు కుట్ర చేసి పండుగ సాయన్నను అంతమొందించారని, అటువంటి వీరున్ని స్ఫూర్తిగా తీసుకొని ముదిరాజులంతా తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని రవీందర్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు సంగిని జనార్ధన్, కుల పెద్ద మనుషులు బోయిని సారయ్య, బోయిని సారంగపాణి, గుండ్ర రాజు, గంధసిరి శ్రీకాంత్, ముదిరాజ్ కులానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆధిపత్యం కోసం వైద్యుల వాగ్వాదం

**- నాకు చెప్పకుండా ఎలా నిర్వహిస్తారు**

**- అడగాల్సిన వారిని అడగడం మరిచారు**

**- ఆధిపత్యం కోసం అందరి ముందు అరిచారు**

నర్సంపేట, నవంబర్ 21,సూర్య మేజర్ న్యూస్: పట్టణ కేంద్రంలో ఉన్న జిల్లా ఆస్పత్రిలో ఆధిపత్య పోరు నివురు కప్పిన నిప్పులా ఉండి సదరన్ క్యాంపు సందర్భంగా బయటపడింది.సదరన్ క్యాంపు నాకు తెలియకుండా ఎలా నిర్వహిస్తారని కాలేజ్ సూపర్డెంట్ కిషన్ సదరం నిర్వాకుడు ఆర్థోపెడిక్ వైద్యుడు విరిన్ పై అందరి ముందే అరిచి ఆధిపత్యం చలాయించాలని చూసినట్లు సమాచారం.వాస్తవానికి సదరన్ క్యాంప్ సంబంధించిన నిర్వహణ బాధ్యత జిల్లా ఆస్పత్రి నిర్వాహకులకే ఉంది అంతేకాకుండా జిల్లా ఆసుపత్రిని సైతం ఇంతవరకు మెడికల్ కళాశాలకు అప్పగించలేదు.నిర్వహణ బాధ్యతలు సైతం జిల్లా ఉన్నతాధికారుల నుంచి వస్తాయి.ఇదంతా తెలిసి కూడా సూపర్డెంట్ కిషన్ ఎందుకు ఆర్థోపెడిక్ వైద్యుడు విరిన్ పై ఎందుకు అరిచారు.సమాచారం ఒక సూపరిండెంట్ ఇంకో సూపరిండెంట్ ను అడగాలి కానీ ఇలా అందరి ముందు అరవడం వెనుక ఉన్న కారణం ఏమై ఉంటుంది.

**- తనను ఎవరు ఏం చేయలేరనేనా...?**

నర్సంపేటకు మెడికల్ కళాశాల మంజూరు కాగానే ఆయనకు ప్రాధాన్యత ఇచ్చి ఆయనకు ప్రాధాన్యత ఇచ్చి పెద్ద సార్ కుర్చీలో కూర్చోబెట్టి అధిక ప్రాధాన్యతను కల్పించింది. అయితే ఆయన కూడా ఏమాత్రం తగ్గకుండా బాధ్యతలను నిర్వహించారు కళాశాల అనుమతి రావడానికి తన వంతు పాత్రను పోషించారు. నూతన మెడికల్ కళాశాలకు పోస్టుల భర్తీ మరియు నోటిఫికేషన్ విషయంలో తల దూర్చి కొంత అపవాదు మూట కట్టుకున్న అది విచారణ జరగకపోవడంతో ఆయన నియమించిన వారు అర్హత లేకపోయినా అందులో పెద్ద పాత్ర పోషిస్తూ జీవనం గడుపుతున్నారు.

అధికారులు స్పందించి సదరన్ క్యాంప్ నిర్వహణ సమయంలో జరిగిన వాగ్వాదం పట్ల విచారణ జరిపి తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి ఎందుకంటే హెూదాలు మరిచి ఇలా పదిమందిలో పలుచన అయ్యి ప్రభుత్వాన్ని బద్నాం చేయడం ఎంత వరకు సమంజసం అనేది ఆలోచించాలి.

# ముదిరాజ్ లను రాజకీయంగా, ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలి

**కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అన్ని అంశాలను అమలు చేయాలి**

**ఘనంగా తెలంగాణ ముదిరాజ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



దేవరుప్పుల నవంబర్ 21 (మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్ ఆవరణలో ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న ముదిరాజులు బీసీడీలో ఉండటం వలన నిరాదరణకు గురవుతున్నామని విద్యా, ఉద్యోగ, అవకాశాలు లేక దినసరి కూలీలుగా, ఆటో డ్రైవర్లుగా మారి జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అన్ని అంశాలను అమలు చేయాలని కోరారు. దశాబ్దాల కాలంగా రిజర్వేషన్ సౌకర్యాలకు దూరమే ఆర్థికంగా నష్టము జరిగి ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులమైన మేము అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నామని, ఇతర వృత్తులపై ఉండి అత్యంత పేదరికంలో దుర్భరమైన పరిస్థితుల్లో తమ జీవనాన్ని కొనసాగిస్తూ సమాజంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అత్యంత తక్కువ స్థాయిలో ఉన్నామని ముదిరాజులను రాజకీయంగా, ఆర్థికంగా ఆదుకోవాలని, చట్టసభల్లో స్థానిక సంస్థలలో మాకు కనీసం 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నర్ర సోమశేఖర్, బొజ్జం యాకన్న, బోందుగుల యాదగిరి, నర్ర స్వామి, నర్ర సోమయ్య, పసుల రవి, చిట్టబోయిన వీరయ్య, బొందుగుల నరసయ్య , నీరటి రమేష్, నీరటి ఉప్పలయ్య ,దాసరి సోమయ్య, దుంపల సంపత్, నర్ర మహేష్, కాశ యాకయ్య, ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ ఫోర్ ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్21, మేజర్ న్యూస్(సూర్య):గ్రూప్ ఫోర్ ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ను నిర్వహించారు.గురువారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్,ఫోర్, ద్వారా జిల్లాకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరిగింది.జిల్లా వ్యాప్తంగా 71 మంది అభ్యర్థులు రెవెన్యూ శాఖకు ఎంపిక కాగా గురువారం 61 మంది అభ్యర్థులు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కు హాజరయ్యారు.

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎఫ్ బియ్యంపట్టుకున్న పోలీసులు



నెల్లికుదురునవంబర్ 21 మేజర్ న్యూస్(సూర్య) మండలంలో అక్రమంగాఐదు క్వింటాలపిడిఎస్ బియ్యం తరలిస్తున్నముగ్గురిపైస్థానిక ఎస్సై రమేష్ బాబుగురువారంకేసు నమోదు చేసి,తరలిస్తున్న టాటాఏసి వాహనాన్ని సీజ్ చేశారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ పిడిఎస్ బియ్యాన్ని తరలించడంచట్టరీత్యా నేరమని,అక్రమాలకు పాల్పడితేఊరుకునేది లేదని హెచ్చరించారు.ఎస్సై వెంటపోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇనుపరాతి గుట్టల్లో నా పేరున భూమి లేదు ఎన్నారై





### రైతుల పక్షాన నిలబడితే బురద చల్లుతున్నారు
### నా భూమి అంత కొనుగోలు చేసింది
### పట్టా భూమి పోలీస్ అధికారి
### అందరిని ఇబ్బందుల గురి చేసేది ఫారెస్ట్ వారే

ధర్మసాగర్ నవంబర్ 21(మేజర్ న్యూస్)బీ ఇనపరాతి గుట్టల్లో తన పేరున గజం జాగ సైతం లేదని తాను రైతుల పక్షాన నిలబడినందుకే తనపై బురద జలుతున్నారని ఎన్నారై ఆవేదన చెందారు. తన కుటుంబ సభ్యుల పేరున 18 ఎకరాలు ఉన్న మాట వాస్తవమేనని అయితే మా తాత పేరు కూడా రామిరెడ్డి కావడంతో అందరు నన్నే అనుకుంటున్నారని వాపోయారు. ముప్పారం శివారులో దేవునూరు గట్లలో 213 సర్వే నెంబర్లు తమ తాత పేరుపై 18 ఎకరాల 22 గుంటల భూమి ఉందని తన వారసులకు అందరికీ వర్తిస్తుందని తెలిపారు. తన కుటుంబ సభ్యులైన రాజిరెడ్డి, నరసింహారెడ్డి, భారతమ్మ, రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, నీరజా దేవి ల పేర్లపై ఒక్కొక్కరికి మూడు ఎకరాలు తమ వారసత్వపు ఆస్తిగా ఆయన తెలిపారు. దేవునూరు గుట్టల వివాదం పుట్టించిన డాక్టర్ తాటికొండ రాజయ్యకు విషయం అంతా తెలుసని అన్నారు. తమ భూమిని నీ రజాదేవి కి అమ్మకం జరుపగా తనకు 215 సర్వే నెంబర్ లో 2.38 ఎకరాల భూమి ఉందని ఈ భూమిని వారు టెక్స్టైల్ పార్కుకు 2016లో అమ్మకున్నారని తెలిపారు. సెత్వార్ కాలం నుండే ఈ భూములన్ని తమ తాత పేరున వచ్చాయని వారు తెలిపారు. ముప్పారం గ్రామానికి చెందిన సర్వే నంబర్లు 47 లో 855 ఎకరాలు,810 లో 10 ఎకరాలు,811లో12 ఎకరాలు, 812 లో 10 ఎకరాలు, 813 లో 9 ఎకరాలు,814/ఎ లో9 ఎకరాలు, 814/బి లో9 ఎకరాలు, 815 లో 22 ఎకరాల భూమి ఉందని గతంలోనే సర్వే రిపోర్ట్ చేశారని దాని ప్రకారంగానే సెప్టెంబర్ 2024లో ధర్మసాగర్ ఎమ్మార్వో చేసిన సర్వే భూమి ఉందని తెలిపారు కాగా నేటికీ సర్వేనెంబర్ 47 బంచరాయి భూమి గానీ చూపెడుతుందని అన్నారు. ఈ భూములపై అనేక కోర్టు కేసులు ఫారెస్ట్ వారు తమపై పెట్టి వేధిస్తున్నారని అన్నారు. కోర్టు కేసు వివరాలు ఈ విధంగా ఉన్నాయి ఓఎస్ 85/208 జిల్లా కోర్టులో, డబ్ల్యూ పి 6769/ 2021 హైకోర్టులో కేసులకు వెళ్లామని తెలిపారు. కాగా గతంలో తన భూమిలో భారీ వాహనాలతో మట్టిని తొలగిస్తుండగా సదరు అధికారులు వాహనాలను సీజ్ చేశారని తెలిపారు. ఈ కేసులో వాహనాలు విడిపించడానికి సిసి 1013/2021 వచ్చిందని తెలిపారు. డబ్ల్యూ పి 41746/2022, హైకోర్టులో ఉందని దీంతోపాటు సిసి 2002/2022 తమకు ఫీవర్ గా వచ్చాయని తెలిపారు. డబ్ల్యూ పి 7146/2024 హైకోర్టులో నడుస్తుందని తెలిపారు. దీంతోపాటు డబ్ల్యూ పి 33317/2022 కే సైతం హైకోర్టులో ఉందని వారు తెలిపారు . మమ్మల్ని ఇంతగా ఇబ్బంది చేస్తున్నా సరే ఫారెస్ట్ అధికారులు మాత్రం మా సర్వే నంబర్ పక్కనే రెండు ఎకరాల స్థలంలో పర్మినెంట్ గా షెడ్డు వేసుకుని పాడి పశువులను పెంచుతున్నప్పటికీ చూస్తూ ఊరుకుంటున్నారని ఆరోపించారు.

**పోలీస్ అధికారి వివరణ**

దేవనూరు గుట్టల్లోని సర్వేనెంబర్ 214లో తనకు ఏడెకరాల 33 గుంటలు భూమి ఉందని ఇదంతా పట్టేదార్ పాస్ బుక్కుల ఉన్నాయని ఇదంతా పట్టా భూమిగా ఆయన వివరించారు. ఈ భూములు బిరుదు రాజు నారాయణ రాజు వద్ద కందగడ్డ రామారావు 1986లో ఖరీదు చేశాడని , ఆయన వద్ద నుండి తాను ఖరీదు చేసినట్లు ఆయన తెలిపారు. అయితే ఈ సర్వే నెంబరు ఫారెస్ట్ గెజిట్లో గాని వివాదంలో కానీ లేదని గతంలో బోళ్ళ బాబురావు పై రఘు నారాయణ రాజు కేసు వేయగా ఇరువురు కోర్టుకు వెళ్లారని తెలిపారు .ఇట్టి విషయంలో 2014లోనే బోళ్ళ బాబురావు రఘు నారాయణ రాజులు కోర్టులో కాంప్రమైజ్ కావడంతో ఈ భూమిలో ఎలాంటి వివేధం లేదని ఆయన తెలిపారు. ఉన్నది ఏడెకరాల 33 గుంటలు కాగా ఫారెస్ట్ అధికారులు ఈ భూమిని తమదే అంటూనే ఫారెస్ట్ ఎన్వోసీ తీసుకురావాలని అప్పటి ఎమ్మార్వో ఆంక్షలు పెట్టడంతో తనకు రావాల్సిన నాలుగు ఎకరాల భూమిని పట్టా రాకుండా నిలిపివేశారని తెలిపారు. అయితే సదరు పట్టేదారు నుండి తాను జిపిఏ పొంది ఉన్నానని పోలీసు అధికారి తెలిపారు. ఈ విషయాలపై ఎఫ్ఆర్ఓ ను వివరణ కోరగా 213,214 సర్వే నెంబర్లు ఫారెస్ట్ భూములు కావన్న విషయం ఇప్పటికీ మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు ఫారెస్ట్ భూములను చూపెట్టడంతో వివాదం మొదలైందని తెలిపారు అయితే ఫారెస్ట్ భూమి ఎంత ఉందో మాది మాకు ఇచ్చి మీ భూమి ఎన్ని అయినా మీరు దున్నుకోండి సాగు చేసుకోండి అమ్ముకోండి మాకేం అభ్యంతరం లేదని ఆయన తెలిపారు ఇట్టి విషయాలపై రెవెన్యూ ఫారెస్ట్ అధికారులు ఉమ్మడిగా జరిపిన సర్వేలు నిజమైనవే అని ఆ సర్వేలన్నిటిలోనూ మేము మా భూములను కాపాడుకోవడానికి కోర్టులను ఆశ్రయించమని తెలిపారు. తన పదవీ విరమణ దగ్గర్లోనే ఉందని ,కావాలని ఎవరిని ఇబ్బందులకు గురి చేసే ఉద్దేశం తనకు లేదని, తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తున్నానని ఎవరికైనా బాధ కలిగిన ,.కోపం వచ్చినా తాను చేసేది ఏమీ లేదని, జాతీయ సహజ సంపద కాపాడటమే తమ వృత్తి ధర్మం అని ఆయన తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా ఎదుగాలి - ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట, నవంబర్ 21,సూర్య మేజర్ న్యూస్:మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ఆర్థికంగా బలపడాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.మండలంలోని మాధన్నపేట గ్రామానికి చెందిన 35మంది మహిళలు తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార సాధికారత సంస్థ వారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్నారు.శిక్షణ పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని వారికి ధ్రువపత్రాలు పంపిణీ చేశారు.స్వయం ఉపాధి కోర్సులు నేర్చుకుని అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా మహిళలకు వారు సూచించారు.

## విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే "చెకుముకి"









దేవరుప్పుల నవంబర్ 21 (మేజర్ న్యూస్ సూర్య):పాఠశాల స్థాయిలో విద్యార్థుల ప్రతిభ గుర్తించేందుకే చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు దేవరుప్పుల బాలయేసు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజుతెలిపారు. మండల స్థాయిలో చెకుమకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానంలో నిలిచి ప్రతిభ కనబరిచిన అర్జున్ 10వ తరగతి, సాత్విక్ 9వ తరగతి, సృజన్ 8వ తరగతి విద్యార్థులను కరస్పాండెంట్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలో పోటీ పరీక్షల్లో పాల్గొంటే భవిష్యత్తులో పోటీ పరీక్షలపై భయం ఉండదని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలంటే చెకుముకి ప్రతిభా పరీక్షలు ఎంతో తోడ్పడతాయని తెలిపారు. చెకుముకి పోటీ పరీక్షల్లో విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఎంతో దోహదపడతాయన్నారు. విజ్ఞానంపై ఆసక్తి పెంచుకొని మూఢనమ్మకాలను పారద్రోలాలన్నారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అనుచిత వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉంది.



### కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి సంపత్

వేలేరు,నవంబర్ 21సూర్య న్యూస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై బిఆర్ఎస్ నాయకులు అనుచితవ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంంగా ఉందని కాంగ్రేస్ పార్టీ వేలేరు మండలఅధ్యక్షుడు కత్తి సంపత్, వేలేరు గ్రామ మాజీసర్పంచ్ లు విజయపూరి మల్లికార్జున్, గోదల రాజిరెడ్డి అన్నారు, గురువారం వేలేరు మండలకేంద్రంలోని మల్లికార్జున్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో మాట్లాడారు. వేలేరు మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీనాయకులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరైందికాదని వేలేరు మండలాన్ని కడియం శ్రీహరి గతంలోనే మంత్రిగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి వనులు చేశాడని నేడు వేలేరు మండలం ఏర్పాటు కేవలం ఎమ్మెల్యే రాజేశ్వర్రెడ్డి మాత్రమే చేశారనడం సరైందికాదని పల్ల రాజేశ్వర్రెడ్డితో పాటు కడియం శ్రీహరి కూడా కృషిచేశాడని అన్నారు. అలాగే స్థానిక బిఆర్ఎస్ శ్రేణులు గుడి డబ్బులు వాడుకున్నారన్నారు. కానీ అవిలెక్కలతోసహాఆనాడే గుడిలోనే తెలుపడం జరిగిందని ఇక గుప్త నిధుల తవ్వకాలు జరిపారని అన్నారు. ఇప్పటికైనా వాటిపై పోలీస్ స్టేషన్లో లోనే వ్యవహారం తేలిపోయిందంటూ వ్యక్తిగతంగా పలానా వ్యక్తే ముదిరాజ్ కులానికి చెందిన వారిని కించపరుచలేదని అలామట్లాడితే ముదిరాజ్ కులస్తులు ఊరుకునేవారుకాదని ఇలా వచ్చీరాని విషయాలను కల్పిస్తూ మాపై, మా ఎమ్మెల్యే కడియం పై పలువిమర్శలు చేయడం సరైందికాదని ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతం ఐతే ఊరుకునేదిలేదని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కత్తి సంపత్, మాజీసర్పంచ్లు విజయపురి మల్లికార్జున్,గోదల రాజిరెడ్డి, దేవిరెడ్డి, మాజీఎంపిపి రవిందర్ యాదవ్, లక్ష్మణనాయక్, బైరి శ్రీనివాస్, కొయ్యడ రాజు, తాటికాయల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహా పాదయాత్రను విజయవంతం చేయాలి



పర్వతగిరి ( నవంబర్ 21) సూర్య న్యూస్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ,రాష్ట్రమహిళ అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 27-28 తేదీలలో కరీంనగర్ నుండి వేములవాడ కు మహా పాదయాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమకారుల అందరూ కలిసి పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉద్యమకారుల హక్కుల సాధనకై పోరాడుతామని అన్నారు .అనంతరం పోస్టర్ ను జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ ,మండల అధ్యక్షులు చల్ల వెంకటేశ్వర్లు , గారుగు రాజు, జిల్లా మీడియా అధికార ప్రతినిధి నర్మెట యాదగిరి జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి, నెక్కొండ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, ముదురుకొల్ల నాగరాజు, కత్తులు శ్రీనివాస్ ,మహమ్మద్ గఫర్ హర్షం కుమార్ ,చింతల శ్రీను ,మెరుగు వెంకన్న , వడ్లకొండ రమేష్ ,బొట్ల మధు బూర శ్యాం సుందర్ గౌడ్ , హరకృష్ణ సదయ్య ళాకారుల మండల అధ్యక్షురాలు విజయ , పోస్టర్ ఆవిష్కరించారు తదితరులు పాల్గొన్నారు

# బాలుడి నిండు ప్రాణం బలికొన్న బాలయేసు స్కూల్ బస్సు





దేవరుప్పుల నవంబర్ 21 (మేజర్ న్యూస్ సూర్య):గురువారం ఉదయం ప్రమాదవశాత్తు స్కూల్ బస్సు కిందపడి రెండు సంవత్సరముల బాలుడు మృతి చెందిన ఘటన కోడకండ్ల మండలంలోని చెరువుముందు తండాలో చోటుచేసుకుంది. దేవరుప్పుల మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రైవేట్ బస్సు కిందపడి ప్రమాదవశాత్తు వాంకుడోతూ శ్రీహన్ (2) సంవత్సరాల బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు.

వాంకుడోతు రమేష్ భార్య సరోజన ఉదయం 08:40 గంటల ప్రాంతంలో తన పెద్ద కూతురు సాన్వికను స్కూలు బస్సు ఎక్కిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు బాలుడు బస్సు ఎదురుగా రావడంతో గమనించని బాలయేసు స్కూల్ బస్సు డ్రైవర్ బాలుడిపై నుంచి బస్సు టైరు ఎక్కడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. అనుకోకుండా జరిగిన సంఘటనతో కుటుంబ సభ్యులలో తీవ్ర విషాదం నెలకొంది. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు కన్నీరు మున్నీరైయ్యారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే బాలుడు మృతి చెందాడని తండావాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఘటన స్థలానికి చేరుకున్న పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి, కొడకండ్ల ఎస్సై రాజు, దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్ ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పాఠశాల యజమాన్యం బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు కోరారు.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఎన్నిక






## వరంగల్,హన్మకొండ నూతన కమిటీలను రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు.

వరంగల్ ప్రతినిధి నవంబర్21 మేజర్ న్యూస్(సూర్య)తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ )వరంగల్ మరియు హన్మకొండ జిల్లా శాఖల నూతన కార్యవర్గ సభ్యులను గురువారం హనుమకొండ ఐడిఓసి ప్రాంగణంలోని టీజీవో భవన్లో ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశానికి టీజీవో సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మరియు టీజీ జాక్ సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ,సహ అధ్యక్షులు బి శ్యామ్,ఉపాధ్యక్షులు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ ఏ జగన్మోహన్రావు,కోశాధికారి ఎం ఉపేందర్ రెడ్డి మరియు దీపా రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.రెండు జిల్లాల నూతన కమిటీల ఎన్నికలు నిర్వహించుటకు ఎన్నికల అధికారులుగా ఉపేందర్ రెడ్డి,ఈగ వెంకటేశ్వర్లు మరియు హనుమకొండ జిల్లాకు మురళీధర్ రెడ్డి నాగ నారాయణ వరంగల్ జిల్లాకు వ్యవహరించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీలను వారు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన రెండు జిల్లాల కమిటీ సభ్యులను రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా సంఘ బలోపేతానికి అందరూ సభ్యులు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మేయర్ ను కలిసిన బల్దియా సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు



## నూతనం గా ఎన్నికైన వరంగల్ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం

వరంగల్ టౌన్, నవంబర్ 21, మేజర్ న్యూస్ సూర్య, ఇటీవల నూతనం గా ఎన్నికైన బల్దియా వరంగల్ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గురువారం నగర మేయర్ గుండు సుధారాణి ని బల్దియా ప్రధాన కార్యాలయం లో మర్యాద పూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించడం లో కృషి చేసిన మేయర్ కు కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంట్రాక్టర్లు మేయర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా నూతనం గా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పూజారి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు సుధాకర్ , ఉపాధ్యక్షులు మేకల రమేష్, దూకుడు సోమయ్య, సిలువేరు కోటేశ్వర్, బొంత సోమయ్య, ఓర్పు ఎల్లయ్య, ఓర్పు మల్లయ్య ,చీఫ్ అడ్వైజర్ గోల్కొండ సాంబయ్య, జనరల్ సెక్రెటరీ మిట్టపల్లి రాజేందర్, కోశాధికారి మధుసూదన్ ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు